PRAMUKHANDHRA 29th Year of Publication We carry the news and views of Telugus

29 వ సంవత్సరం

# ప్రముఖాంధ్ర



వ్యవస్థాపకులు
శ్రీ గోటేటి శ్రీరామారావు

₹.15
మార్చి 2023



THE ONE AND ONLY TELUGU MAGAZINE CIRCULATED IN USA, UK, CANADA, GERMANY, AUSTRALIA, MAURITIUS, SOUTH AFRICA, UAE, KUWAIT, SINGAPORE, MALAYSIA & ALL OVER INDIA




ఆయన(నాన్న) నన్ను పట్టుకున్నారా ?
నేను ఆయన్ను పట్టుకున్నానా ?
ఆయనే నన్ను జీవితంలో పడనివ్వకుండా,
సంప్రదాయాలనుండి చేజారి పోకుండా,
ఒడిదుడుకుల నుండి సడలకుండా
పట్టుకున్న ఆయనే
మా నాన్న
నా గురువు
మార్గదర్శి
ఆ ప్రక్కనే **way to lift** అని వుంది చూశారా!

ప్రతి తండ్రి కోరే కోరిక అదేగా , తన పిల్లలు పైకి రావాలని ,ఉన్నత శిఖరాలు అందుకోవాలని ఆశిస్తారు. ఆర్థికంగానే కాదు వ్యక్తిగాను వ్యక్తిత్వంలోను పైకి రావాలని కోరుకుంటారు.

ఆయన పుట్టినరోజు మార్చ్ 7.

90 ఏళ్ళు, పుట్టినరోజులు జరుపుకోవడమంటే ఆయనకు ఇష్టం.

ఆయన మా మధ్య భౌతికంగా లేక పోయినా కుటుంబ సభ్యులందరం ఆయన్ను ఫొటోలో మనిషిలా కాకుండా, గుండెలో ఆయన బింబాన్ని నిలుపుకుని ఆయన జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూనే వుంటాం. ఆయన మా హౌస్ మ్యాన్ ఆర్మీ , మా హీరో. సర్వం, సర్వస్వం.

-గోటేటి వెంకటేశ్వరరావు




# ప్రముఖాంధ్ర

ప్రపంచ తెలుగుల మానస పత్రిక

మార్చి 2023

సంపుటి : 29 **340** సంచిక : 3




# విశ్వహితం కోరునాడు విధ్వంసములుంటాయా?

**తె**లుగులు – ఆంధ్రులూ ఒకటే! ఆంధ్రులూ భారతీయులొకటే! భారతీయులూ విశ్వజనులూ ఒకటే.

చెలిమి చలములు ఊరేదాకా, చెలిమి బలములు నిలిచేదాకా, చెలిమి వెన్నెలలు కాసేదాకా, చెలిమిరాగములు బతికేదా– బ్రతుకమ్మ – బ్రతుకు అన్నాడు ప్రజాకవి కాళోజీ నారాయణరావు.

భావుకత్వం, కోమలత్వం, సరసత్వం, సరస్వతీత్వం, దయాళుత్వం, క్షమ త్వం, ప్రజ్ఞాత్వం, ప్రసన్నత్వం, మధురత్వం, మంజులత్వం, మిత్రత్వం, కళా ప్రియ త్వములను హృదయంలో పాదుకొలుపుకుని, ప్రోదికావించే వారికి, వారి సన్ని హితులకు, హితులకూ ఆనందానుభూతి కలుగకుండా ఉండనే ఉండదు కదా!

ఒకభాష, ఒక ప్రాంతం ఉండాలనుకోవడంలోని అంతరార్థం కలిసికట్టు తనం, కలిమితనం, కలహలేమితనానికి ఉద్దేశింపబడింది.

ఆంధ్రుడు / తెలుగువాడెపుడో హృదయాన్ని విస్తృతపరచుకున్నాడు. నదులు సాగరములు దాటాడు. అప్పుడు ప్రపంచ చిత్రపటం లేదు. విమాన ములు లేవు, రైళ్లు లేవు, యాంత్రికమైనవేవీ లేవు. గాలి ఓడలూ, పడవలే ఉన్నవి. గాలి ఎటువీస్తే అటు వెళ్ళేవిగానీ వాటికి దిశానిర్దేశం లేదు. భూమి, వాసములు కనపడేసరికి బ్రహ్మానంద కందితుడౌతూ అక్కడ తెలుగువాడు అడుగు పెట్టే వాడు, తనతో తెచ్చుకున్న ఉత్పత్తి వస్తువులను విక్రయించేవాడు, అప్పుడతడి కా దేశమేదో తెలియదు; భాష యేదో తెలియదు. ఈ రెండిటికీ అతీతంగా వారితో మనసులు కలుపుకోవడానికి పైన ఉదహరించిన సదుత్తమ భావాలే సత్తువులయ్యాయి.

ఆంధ్రుడన్నా, తెలుగువాడన్నా, భారతీయులన్నా ఏకభావమే! ఏకభావం తోనే ప్రపంచంలోని అన్ని దేశాల్నూ కలుపుకున్నాడు. చేపలా ఈదుకు వెళ్ళాడు. చీమలా యోజనాలకు యోజనాలు పయనం చేసాడు; ప్రయోజకు డనిపించుకున్నాడు. ప్రపంచంలోని అన్ని దేశాల్లోనూ తెలుగువాడుండడానికీ, ఉనికి యేర్పరచుకోవడానికే ఈ కలుపుగోరుతనం కారణమైంది!

ఇన్ని ఖండాలూ, ఇన్ని దేశాలూ ఉన్నాయని ఆనాడెవడూ ఊహించలేదు; ఊహకు అతీతంగా వ్యవహరించాడు. ప్రస్తుత విద్యార్థికులు కొలంబస్ గురించి చెబుతారు? వాస్కోడిగామా గురించి చెబుతారు. కానీ మర ఓడలు లేని ఆ రోజుల్లో గాలి తెరలు కట్టిన నౌకలో పయనించారు. ఆ ఓడ ఏ దేశతీరం చేరితే తెలుగువాడు అక్కడ అడుగుపెట్టాడు. ఆ అడుగును బలంగా వేసాడు, వాణిజ్యం చేసారు. ఆ దేశసంస్కృతిని అధ్యయనం చేసాడు. అవగాహనం చేసుకున్నాడు. విద్యనభ్యసించాడు; వినయం పెంచుకున్నాడు. సహజంగా తెలుగువారికుండే విధేయత, విజ్ఞత, కృతజ్ఞతలే అలంకారము లయ్యాయి.

**కృతఘ్నే నాస్తి నిష్కృతీ** – అన్న ఆర్యోక్తి.

మనిషిలోని దైవత్వాన్ని చూసాడు. మట్టిలోని దైవత్వాన్ని చూసాడు, ఆకాశంలోని దైవత్వాన్ని చూసాడు.


రాముణ్ణి ఆదర్శంగా తీసుకున్నాడు, ఆత్మ రాముణ్ణి ఆరాధించాడు. విగ్రహా రాధనతోనే మనస్సును కట్టివేయవచ్చునని విశ్వానికెరుకపరిచింది తెలుగు వాడే! విశ్వరహస్యాలు తెలిపినది తెలుగువాడే! విశ్వాత్మకుడు తెలుగువాడే! విశ్వ కుటుంబ విస్తరణమే విశ్వశాన్తికరమన్నదీ తెలుగువాడే! ఈ విశ్వాన్ని ఏదో అనూహ్యమైన శక్తి నడిపిస్తుందనీ, ఆ శక్తే భగవంతుడని నిరూపించిన వాడూ తెలుగువాడే.

తెలుగువాడిని వినా జగతిని ఊహించలేము. తెలుగువాడి వినాప్రగతి నూహించలేము.

ఇంతటి ప్రతిభావంతుడైన తెలుగువాడు వందల సంవత్సరాల తెలుగు భాషను మరువడం తమను తాము హత్య చేసుకోవడమే అవుతుంది. **ఏను తెలుగు వల్లభుడననే శ్రీకృష్ణ దేవరాయల్ను స్మరించే** వాళ్ళు తెలుగుభాషనూ అభిమానించాలి! ఆరాధించాలి!

ఎన్ని ఇతర భాషలను నేర్చినా, తెలుగు నిరక్ష రాస్యుడుండరాదని శపథం చేద్దాం!

వందే తెలుగుమాతరమ్! వందే భారత మాతరమ్! తెలుగు వర్ధిల్లు గాక!





బుధజన విధేయుడు

**– గోటేటి శ్రీరామారావు**

(నవంబర్ 2014)


Founder Editor : **GOTETI SRI RAMA RAO**, Editor : **GOTETI VENKATESWARA RAO**
Printed, Published & Owned by **G.V.RAO**, Associate Editor
at **GOTETI GRAPHICS**, 16 (64), Thambiah Reddy Road, West Mambalam, Chennai - 33.
Phone : 91-44-24742091, 91-44-23716322, 91-44-24894145 - Tele Fax : 91-44-23716322
**www.pramukhandhra.org/E.mail : pramukhandhra95@gmail.com**
**YEARLY SUBSCRIPTION : RS. 216/- PROMOTERS SUBSCRIPTION : RS. 2116/-**





# సకల సౌభాగ్యాలను అందించే సారంగపాణి

తనను నిందించేవారిని, వంచించేవారిని జీవన సౌఖ్యం అందించడం వైకుంఠనాధుడి గుణాతిశయం. ఆ స్వామి తనను వ్యతిరేకించిన హిరణ్యాక్షుడుని క్షమించాడు. హిరణ్యకశిపుని తనలో ఐక్యపరచుకున్నాడు.

స్వామివారి ఈ గుణాతిశయం మహాలక్ష్మి మనస్సును క్షోభపెట్టింది. దామోదరుడిని కొంత కాలం వీడి, వేరుగా ఉంటేనే ఆయన గుణం మారగలదని భావించిన ఆ అమ్మవారు వైకుంఠ వాసం వీడారు.


తెలియనితనం వల్ల తప్పిదాలకు పాల్పడేవారిని దండించడం ఎలాగని భావించే శ్రీవారు, మహాలక్ష్మి మనస్సు మారి తనను చేరుకునే తరుణం కోసం వేచి ఉన్నారు.

మహాలక్ష్మి కొల్హాపురంలో ఘోర తపస్సు చేసి, అక్కడే ఆలయం నిర్మించుకుంది. తిరుచానూరు క్షేత్రంలోని తటాకం తామరలో ఆవిర్భవించి అక్కడా ఆలయం నిర్మించుకుంది. ఆ తర్వాత శ్రీవారిని వీడటం తప్పిదమని భావించి తన సతిదేవుని చెంతకు చేరాలని తపించిపోయింది.

చోళనాట తిరుకుడందైలో కళకళలాడుతున్న ఓ పుష్కరిణిలో అమ్మవారు అవతరించారు. ఆమెను హేమరుషి అనే మునీశ్వరుడు చెంతకు తీసుకుని పెంచారు. పొయిగైలో పూచిన పూల కొమ్మ అనే భావార్థం కలిగేలా కోమల వళ్లి. అని ఆమెకు నామకరణం చేశారు.

కోమలవళ్ళి పెళ్లీడుకు వచ్చింది. తనకు కాబోయే సతీదేవుడు పరంధాముడేనని తండ్రి వద్ద నొక్కి వక్కాణించింది. ఆ స్వామివారిని తలంచుకుంటూ ఆ కొలనులోనే తపస్సు చేసింది.

పొయ్‌గైలో పూచిన పూలకొమ్మ తనకోసం తపస్సు చేస్తున్నట్లు తెలుసుకున్న వైకుంఠవాసుడు ఇక ఆమెను తపింపజేయడం అనుచితమని భావించి వైకుంఠం నుండి పరివారసమేతముగా రథారూఢుడై విచ్చేసి తండ్రి స్థానంలో ఉన్న హేమరుషి వద్ద అనుమతి పొంది అమ్మవారిని పరిణయమాడారు.



ఆ తర్వాత అమ్మవారి కోరిక మేరకు, హేమరుషి అభ్యర్థన మేరకు సారంగపాణి పోయ్‌గై నదీతీరంలో శయన భంగిమలో కొలువుదీరారు. ఆ చోట రంగనాథుడికి ఓ ఆలయం వెలసింది. ఆలయం వద్దే శిల్పాలతో కూడిన అందమైన స్వర్ణకొలను కూడా ఏర్పాటైంది.

ఆలయాల నగరం కుంభకోణం ఆధ్యాత్మిక పర్యాటక స్థలాల జాబితాలో ప్రత్యేక స్థానం పొందింది. ఆ క్షేత్రం నడుమ నిర్మితమై ఉంది. ఈ శ్రీవారి ఆలయం.

సన్నిధి వీధి ప్రారంభమయ్యే చోట మేరుపర్వతాన్ని తలపించే రీతిలో బ్రహ్మాండమైన కొయ్య రథం నిలిచి ఉంది. ఆ రథాన్ని చూడగానే ఎంతమంది వడ్రంగులు, ఎంత మంది శిల్పకళాకారులు ఎన్ని రోజులపాటు శమించి దానిని రూపొందించారో కదా అనే భావం భక్తులందరిలోనూ కలుగక మానదు.

సన్నిధి వీధిలో స్వాగతించే నాలుగుకాళ్ళ మండపం. కాస్త దూరంలో పావురాలు ఎగురుతూ, ఎగురుతూ సేదతీరే బ్రహ్మాండమైన గోపురం కనిపిస్తుంది.

గోపురాన్ని దాటుకుని వెళితే ఇరువైపులా స్తంభాలతో కూడిన విశాలమైన మండపం ఉంటుంది.

ఈ మండపం పొడవునా ఇరువైపులా పశువులు సేదతీరుతుంటాయి. వీటికి అవిశ ఆకులను తినిపిస్తే పరమపుణ్యమని భక్తుల ప్రగాఢ విశ్వాసం. కనుకనే ఈ ఆలయానికి భక్తులు చేత అవిశ ఆకుకట్టలను పట్టుకుని వెళుతూంటారు.

స్థానికేతర భక్తుల కోసం ఆ మండపంలోనే అవిశ ఆకు కట్టలను విక్రయిస్తున్నారు. ఒక కట్ట అవిశ ఆకులను తినడానికి ఆవులు నాలుక చాపి యాచిస్తున్న దృశ్యం చూడచక్కగా ఉంటుంది. ఆ దృశ్యం కోసం ఆ పశువులకు పచ్చటి ఆకుకూరను కొని నోట తినిపించవచ్చు.

ఆ మండపాన్ని దాటుకుని వెళితే నడుమ బలిపీఠం, ధ్వజస్తంభం వాటి తర్వాత బ్రహ్మాండమైన లోగిలి. లెక్కలేనన్ని స్తంభాలు, శిల్పాలు కనువిందు చేస్తాయి.

అమ్మవారి అవతార స్థలం కనుక కోమలవళ్ళి తాయారును దర్శించిన తర్వాతే ఆ పరంధాముని దర్శించడం ఈ ఆలయ ప్రత్యేకాంశంగా ఉంటోంది.

అమ్మవారు శ్రీవారి గర్భాలయం కుడివైపు నాలుగు హస్తాలతో కరుణామూర్తిగా ప్రత్యేక ఆలయంలో కొలువుదీరి ఉంది.

తపమాచరించి తానున్న స్థలానికే శ్రీవారిని రప్పించుకుని పరిణయమాడిన కోమలవళ్ళి తాయార్ తిరుమంజనం చేసి, చీరను ధరింపచేస్తే పెళ్లీడు యువతులకు వివాహం జరుగుతుంది.

ఆమెకు నమస్కరించి సన్నిధిని ప్రదక్షిణం చేస్తే రాతిస్తంబాలు కలిగిన నడకదారి. శ్రీవారి గర్భాలయం వెనుక గోష్టంలో విష్ణువు. అందమైన రూపంలో వేణుగోపాలుడు దర్శనమిస్తారు.



గర్భాలయంలోని మూలవిరాట్టు రంగనాథుడు తన శిరస్సును చేతిపై ఆనించుకుని, ఆదిశేషుడిపై శయనించిన భంగిమలో దర్శనమిస్తారు. శిరస్సు సమీపంలో శ్రీదేవి. పాదముల వద్ద భూదేవి కనువిందు చేస్తారు.

ఉత్సవర్లు సారంగపాణికి నాలుగు హస్తాలు. శంఖు, చక్రం, గద, సారంగం అనే బాణం, ఖడ్గం వంటి పంచాయుధాలతోను, కుడిహస్తం. అభయహస్తంగాను అందంగా దర్శనమిస్తారు.





## ఆలయ విశేషాలు

| | | |
|---|---|---|
| స్థలం పేరు | : | కుంభకోణం |
| స్వామివారి పేరు | : | సారంగపాణి |
| ఎక్కడ ఉన్నది | : | చెన్నై నుండి 280 కి.మీ. దూరంలో. |
| ఎలా వెళ్ళాలి | : | చెన్నై నుండి రైలు, బస్సు, కారులో వెళ్ళవచ్చును. |
| ఎక్కడ బస చేయాలి | : | కుంభకోణంలో అన్ని వసతులతో లాడ్జీలు, రెస్టారెంట్లు ఉన్నాయి. |
| దర్శన సమయం | : | ఉదయం 6.30 నుండి మధ్యాహ్నం 12.30 వరకు, సాయంత్రం 4.00 నుండి రా. 9.00 వరకు. |

తిరుమయిశైఆళ్వారు ఈ క్షేత్రంలో "బసచేసి స్వామి వారి అందచందాలను తిలకించి పులకించి ఈ చోటనే ముక్తినొందారు. శయన రూపంలో ఉన్న. స్వామి వారిని 'లేచి సంభాషించండి స్వామి' అని చెప్పగా స్వామివారు. ఆళ్వార్లను అనుగ్రహించే విధంగా కాస్త లేవదానికి ప్రయత్నించడం చూచి ఆళ్వార్లు 'వర్ధిల్లు కేశవా' అంటూ మంగళాశాసనం పాడారు.

పరంధాముడు తన శిరస్సును కాస్త పైకి లేపిన భంగిమలోనే ఇప్పటికీ దర్శనమిస్తున్నారు. ఈ భంగిమను ఉత్తాన శయనం అని పిలువబడుతోంది. ఆలయంలో కుమారదేశికర్, ఆండాళ్ శ్రీనివాసులకు వేర్వేరు సన్నిధులు ఉన్నాయి. మూలవర్లను పెరియాళ్వారు, పేయాళ్వారు, భూదత్తాళ్వారు, నమ్మాళ్వారు, తిరుమళిసై ఆళ్వారు, తిరుమంగయాళ్వారు, ఆండాళ్ అనే ఏడుగురు ఆళ్వార్లు. మంగళాశాసనం చేశారు.

పెరుమాళ్ గర్భాలయంలో ఆదిశేషుడిపై పవళించిన భంగిమలో పసికందు ఆకారంలో కన్నయ్య విగ్రహం చాలా ప్రసిద్ధమైంది.

సంతాన భాగ్యం లేని దంపతులు ఈ విగ్రహాన్ని తమ చేతిలో పెట్టుకుని ప్రార్థన చేస్తే వారికి త్వరగా సంతానయోగం లభిస్తుంది.

శ్రీవారు మహాలక్ష్మిని పరిణయమాడేందుకు వైకుంఠం నుండి తాను అధిరోహించిన రథంతోపాటు ఈ ప్రదేశానికి విచ్చేశారు కనుక ఆలయ గర్భాలయం ఏనుగులు, గుర్రాలు నడుపుతున్న రథం ఆకారంలో ఉంటుంది.

ఈ కారణం వల్లే ఈ క్షేత్రాన్ని భూలోక వైకుంఠం అని కీర్తింపబడుతోంది. ఈ క్షేత్రమే భూలోకంగా ఉండటంతో ఈ ఆలయంలో ప్రత్యేకంగా స్వర్గ ద్వారం ఉండదు.

యేడాది పొడవునా ఆలయంలో ఉత్సవాలు జరుగుతున్నా చిత్తిరై మాసంలో నిర్వహించే పౌర్ణమి వేడుకలే అత్యంత ప్రధానమైనవి.

ఆ ఉత్సవాలలో బాణసంచా వేడుకలు, డప్పులు వాయిద్యాలు, మంగళ వాయిద్యాలు, నృత్యాలు, వీధి భాగోతాలతో పరివారాలతో శ్రీవారు దర్శనమిస్తారు. ప్రతియేటా పంగుణి ఉత్తిరం రోజున గోదాదేవి తిరుకళ్యాణోత్సవం అత్యంత వైభవంగా జరుగుతుంది.

# అనంత కాలం అంటాం! కాలం విలువనెరుగం!!
# ఆదిఅంతముల్లేని కాలగర్భాన్ని చీల్చుకుని వచ్చాం!!

ఆత్మగౌరవాన్ని అదుపులోకి తీసుకుని వచ్చామా?. వచ్చిన మనం మాయా కల్పిత మైన దేశకాల చిత్రీకృత వైచిత్రంలో సమదృష్టితో వ్యవహరిస్తున్నామనీ అనలేం! ద్వంద్వ దృష్టీభూతులమనీ చెప్పలేం. మన ప్రాచీనుల మార్గదర్శనంలో నడుస్తు న్నామా? అదీ లేదు. సంతోషమందుతున్నామా? దౌఖితులమవుతున్నామా? అదీ తెలియదు.

ఒకతరి సంతోషం. వేరొకతరి దుఃఖం. మరియొకరి సుఖం. ఇంకొకతరి కష్టం. ఎలుగెత్తి ఏమన్నా ప్రయోజనమా? అది కంఠశోషేయవుతుంది.

భవితనుంచి గతంలోకీ వర్తమానంలోకీ కాల ప్రవాహవేగం యెలా ఉందని కూడా తర్కించుకోము. తర్కించుకునే సమయమూ ఉండదు. నవనాగరికం నాజూకు కదా అని అనుకుందామంటే అందుబాజు పట్టిన భావాలు రుగ్మతలై కూర్చుంటు న్నాయ్. పాత చెట్లకు క్రొత్త చివుళ్ళు పూస్తున్నాయేగాని మనిషి ఊసుల్లో, ఊహల్లో, ఉద్యమాల్లో వృద్ధి వినాశనం, క్షామం– కామం, విప్లవం– విశ్వశాంతి చిన్న కుటుంబం – ఏడంతస్తుల ఆవాసం– ఇవే తక్క, వేరు ఆలోచనలు వుండవు.

**వేర్పాటు ధోరణి, విభజనా ధోరణిలే ధరణియందు విరబూస్తున్నవి.**

అనంతమైనదీ, ఐశ్వర్యవంతమైనదీ భూతకాలమనీ, విశేషమైనది భవిష్యత్కాల మనే ఆశాభావం కలగడం లేదు. వర్తమాన కాలం స్వార్థపూరిత వ్యర్థమైనదని నిరాశ, నిస్పృహలు పడుతూ, నిందారోపణలు చేసుకుంటూ ఉంటే సుఖం వచ్చి ఒడిలో కూర్చుంటుందా? **దైవ రూపంబు కాలంబు దానికెపుడు లోటు కలుగదు మన బుద్ధి లోపంబుగాని**– యని పానుగంటివారు చెప్పినట్లు– మనం మంచిగా మసలుతూ కాలంబు మహనీయమైనదని– అది దైవరూపంబనే పవిత్రభావన మనలో కలిగిననాడు అంతటా, అంతఃకరణలోనూ మంచే కలుగుతుంది కానీ ఆ 'మంచి' సుదూరమయ్యింది. చదువులందుగానీ, సభలయందుగానీ కనబడడం లేదు. దొందూదొందేయన్న మనుజభవులు ప్రభువులవుతున్నారనా– రామవిభుడు పుట్టి రఘు కులంబలరించె కురు విభుడు పుట్టి కులము చెరిచె– అని వేమన కవి చెప్పిన పద్యములోని పై రెండు పాదముల భావమే యీనాడు నాడు నాడంతా ప్రభవిస్తున్నది.

రామచంద్రుడూ ప్రభువే! కురువంశసార్వభౌముడైన దుర్యోధనుడూ ప్రభువే! రామరాజ్యాన్నే అందరూ ధర్మరాజ్యం అన్నారు. ఆ రామరాజ్యాన్నే ఆదర్శంగా చేసుకుని ప్రజాస్వామ్యం పుట్టింది. అంతేకాని కురుసార్వభౌముడైన దుర్యోధను న్నెవరూ ఆదర్శంగా తీసుకోలేదు. విశ్వంలోని పలుదేశాలవారు రామాయణమును తమ భాషల్లో అనువదించుకొని, ఆదరించడమే కాకుండా, ఆదర్శ రాజ్యాంగాన్ని రచించుకున్నారు. భారతరాజ్యాంగం కూడా శ్రీరాముని ఆదర్శ రామరాజ్యాంగమే. బౌద్ధమతం స్వీకరించిన అంబేత్కర్, మక్కాలో జన్మించి మన దేశ పౌరసత్వం స్వీక రించి, కేంద్ర ప్రభుత్వంలో తొలి విద్యామంత్రియైన మౌలానా అబుల్‌కలాం ఆజాద్ నుంచీ– నేటి పూర్వ రాష్ట్రపతి అబ్దుల్ కలాం వరకూఅదే బాటలో నడవాలన్నారు. పాకిస్థాన్‌లో ఉండే సరిహద్దుగాంధీగా పిలువబడిన ప్రముఖ నాయకుడు ఖాన్ అబ్దుల్ గఫూర్‌ఖాన్ అదే బాటను అనుసరించారు. ఆఫ్రికా నాయకుడు నెల్సన్ మండేలా కూడా అదే బాటలో నడిచారు. అమెరికాలోని మార్టిన్ లూథర్ కింగ్, అబ్రహాం లింకన్ ఆ బాటలోనే పయనించారు. పేరుకు గాంధీ మార్గమూ, గాంధీ పుట్టిన దేశమే, నెహ్రూగానీ ఎవరూ సత్య అహింసల మార్గాన్ని అనుసరించలేదు.

కాంగ్రెస్ పార్టీ మూలకర్త తెల్లవారి బిడ్డ అనీబిసెంట్ ధర్మమార్గాన్ని ఎవరు నడిచారు. గాంధీ వంశీయులెవరూ రాజకీయంలోకి రానూలేదు. వచ్చినవారు గాంధేయులు కాదు.

గాంధీ వంశజుడు గాకపోయినా రాజీవ్‌గాంధీ మెరుగనిపించాడు. భారతదేశాన్ని సాంకేతికంగా అభివృద్ధి చేయాలనెడి తపన పడ్డాడు. ఇతరగాంధీల్లో ఏ కోశాన చూచినా– ఏ గాంధీతత్వమూ లేదు. పి.వి. నరసింహారావు కాంగ్రెస్ పరపతి నిలిపినా ఆయన్ను సూదిలో నున్న దారాన్ని తీసినట్టు తీసిపారేశారు.

ఇలా జరుగుతుందని, మహాత్మాగాంధీ ముందే ఊహించి, స్వాతంత్ర్య సమర విజయ శంఖం ఊదిన కాంగ్రెస్ అధికార పీఠం అధిష్ఠించవలదన్నారు.

పట్టాభి సీతారామయ్య నుంచీ, నీలం సంజీవరెడ్డి, కాసు బ్రహ్మానందరెడ్డి వరకూ ఆత్మగౌరవం కోసం పాకులాడిన ప్రకాశం పంతులు గారిలా, సర్వస్వమూ త్యాగం చేసిన వారేరీ? కామరాజులా నిరాడంబరంగా జీవించిన వారేరీ? అంటే సమాధానం రాదు– కావున ఆత్మగౌరవం సర్దుకుపోవాలి! ●


రుచికి, సువాసనకి, ఆరోగ్యానికి నాణ్యమైన

"అజంతా"

వక్కపొడి

రవికుమార్ అండ్ కంపెని – చెన్నై



**Statement about ownership and other particulars about Newspaper "PRAMUKHANDRA" Chennai - 600 004.**

**FORM IV (See Rule 8)**

| | | |
|---|---|---|
| 1. Place of Publication | : | Chennai |
| 2. Periodicity of its Publication | : | Monthly |
| 3. Printer's Name | : | **G.V. RAO** |
| Nationality | : | Indian |
| Address | : | Printed at **Goteti Graphics** 64, Thambaiah Reddy Road, West Mambalam, Chennai - 600 033. |
| 4. Publisher's Name | : | **G.V. RAO** |
| Nationality | : | Indian |
| Address | : | 64, Thambaiah Reddy Road, West Mambalam, Chennai - 600 033. |
| 5. Editor's Name | : | **G.V. RAO** |
| Nationality | : | Indian |
| Address | : | 64, Thambaiah Reddy Road, West Mambalam, Chennai - 600 033. |
| 6. Name & Address of individuals who own the Newspaper and Partners | : | **GV RAO** 64, Thambaiah Reddy Road, West Mambalam, Chennai - 600 033. |

I, **G.V. RAO** hereby declare the particulars given above are true to the best of my knowledge and belief.

Date : 28-2-2023 **(Sd.,) GV RAO**

Chennai - 600 033. PUBLISHER

# తెలుగునేల వెలుగునేలగా తళతళలాడిందంటే తెలుగు తల్లిలోని కమ్మని తెలుగుదనమే!



తెలుగువారు అడుగిడిన చోట అమ్మ మంచిదనమే కనిపిస్తుంది. అమ్మ మంచి దనమే సౌరభిస్తుంది. అమ్మ మంచితనమే గుభాళిస్తుంది. మనసు పొరల్లో మలికితనపు పొరలు లేవు. ఈర్ష్యలు లేవు. ఈశ్వరానుగ్రహం, ఈశ్వరి అవ్యాజపు ప్రేమ, వాత్సల్యమే పరిపూర్ణంగా ఉంటుంది. తెలుగువారున్న నేల తళతళలాడుతుంటుంది. మానవత, మమత, మహనీయతయను మూడు లక్షణాలూ ముమ్మూర్తులా తెలుగువానిలో ఉంటాయ్. ఒక్కసారి నెమరేయండి। - చేయెత్తి జై కొట్టు తెలుగోడా। గతమెంతో ఘనకీర్తికలవోడా।

ఏ దేశమేగినా, ఏ వూరు వెళ్ళినా మనసున మరుమల్లెల వాత్సల్య సౌరభాలను తెలుగువాడు విరబూయిస్తూనే ఉంటాడు.

బిళ్ళగోచీ పంచెకట్టడం వాడికే తెలుసు.

బిరుసుగా శిరః కేశములను దువ్వడం వాడికే తెలుసు.

మధ్య పాపిడిని ముచ్చటగా దువ్వడం తెలుగువాడికే తెలుసు!

సైడు పాపిడిని మధ్యపాపిడిని దిద్దుగోవడం వాడికే తెలుసు!

నూనూగు మీసాల నుంచీ మెలితిరిగే మీసం వరకూ దిద్దుకోగలగడం వాడికే తెలుసు!

మీసాలు దువ్వేది రోషం కోసం కాదు ; తల్లితండ్రులు బ్రతికున్నారని చెప్పడం కోసం మీసం సంకేతం!

ఒకకాలంలో ఫ్రెంచి మీసాలను పెట్టుకోవడం చూసాను.

ఓసారి నా మిత్రులతో బొజ్జెంకల్లా ఆ మీసాలేవిట్రాయని తీసేయించాను.

ఫ్రెంచిమీసాల పోలీసోడా ఎంచుకోరా నీదే దేశం- ఎంచుకోరా! నీదే దేశం! నాజూకైన మీసము పైన నాటులెన్నో వేసావేరా ? నీటు గోటూకానీ, నీవు నాగరికతను చంపుతావా ? హిట్లర్‌లా మెలుగుతావా ? అంటూ హేళన చేసి, కొందరి మిత్రులకు బోధించి తీయించేసాను. నా మిత్రులలో కొంతమంది అక్షరాలా అలానే చేసారు. కొంతకాలానికి ఆ అలవాటు అదృశ్యవాటయింది! కట్టూబట్టా మారింది! కానీ మనసులో పారే వాత్సల్యం మారలేదు. ఏ దేశం ఏగినా, ఎందుకాలిడినా పొగడరా నీ జాతి గౌరవం, నిలుపరా నీ జాతి తేజం. చేయెత్తి జై కొట్టర తెలుగోడా ! నీ జాతి గౌరవం నిలుపోర.

వీరరక్తపు ధార వారవోసిన సీమ! వెలనాడు నీదిరా! పలనాడు బాలచంద్రుడు చూడ ఎవరోడోయ్! తాండ్రపాపయగూడ నీవాడోయ్!

తెలుగునేల వెలుగునేలగా తళతళలాడింది. అమ్మఒడిని వెచ్చని ఒడిగా చేసిన చల్లని తల్లి తెలుగు తల్లి.

ఈర్ష్య లేని తల్లి. ఈర్ష్యలేని వొడి అమ్మవొడి. ఆంతర్యంలో అంతులేని ప్రేమగల తల్లి. మకిలిపట్టని మనసు, మమత, అమ్మదనపు కమ్మదనం అమ్మకే చెందుతుంది.

# ఎందరో తెలుగువీరులు రక్తతర్పణం చేస్తేనే దేశ స్వాతంత్రం వెలుగు చూసింది!

తెనాలిలో ఊపిరి పోసుకున్నది! రాయలసీమలో రాజిల్లినది. తెలంగాణాలో రక్త తర్పణం చేసింది.

వీరందరి ఊసూ ఎవరెత్తుకుంటున్నారు? గుండెల్లో గునపాలతో పొడిచిన వార్తలే! గుట్టు చప్పుడు కాకుండా ఉన్నవి రట్టు చేస్తున్నాం! ఆహో ఆంధ్ర దేశమా! నిరతమూ వీరిని స్మరించుము

దేశమనెడి దొడ్డ వృక్షంలో ఎన్ని కూడలు భూక్రాంతమయ్యాయో!

**ఇండియా ఘన చరితకు ఆంధ్రదేశంలో ఆనవాళ్లు**

స్వతంత్ర భారతావనికి ఇప్పుడు ఏడు పదులు. ఈ ప్రయాణంలో– ఆ నాటి స్వాతంత్ర పోరాట ఘట్టాలు అడుగడుగునా పలకరిస్తూనే ఉన్నాయి. భరతజాతి స్వేచ్ఛ కోసం పరితపించిన, ప్రాణాలర్పించిన యోధులు తెలుగువారు ఎందరో ఉన్నారు. ఆయా ప్రదేశాల్లో ఈ ఘట్టాలను వీరులనూ స్మరిస్తూ స్మారక చిహ్నాలు అనేకం. వాటిలో కొన్ని

**ఏడుగురు అమరుల రణరంగం**

1942లో క్విట్ ఇండియా ఉద్యమం పిలుపుతో గుంటూరు జిల్లా తెనాలిలో ఉద్యమం ఊపందుకుంది. అదే సంవత్సరం ఆగస్టు 8 నుంచి 12 తేదీల మధ్య తెనాలి రణరంగంగా మారింది. ఉద్యమకారులు తెనాలి రైల్వేస్టేషన్‌లో ఆయిల్ ట్యాంకర్‌కు నిప్పంటించారు. రెండు వ్యాగన్‌ల విదేశీ సిగరెట్ ప్యాకెట్లను ప్లాట్‌ఫామ్‌పై వేసి తగులబెట్టారు. మద్రాసు నుంచి వచ్చిన ప్యాసింజర్ రైలుకు నిప్పు పెట్టారు. రైల్వేస్టేషన్‌ను సైతం తగులబెట్టారు. అక్కడి నుంచి కొత్తపేటలోని సబ్‌ట్రెజరీ కార్యాలయాన్ని ధ్వంసం చేసేందుకు బయలుదేరిన ఉద్యమకారులను ప్రస్తుత రణరంగ చౌక్ దగ్గర పోలీసులు అడ్డుకున్నారు. ఉద్యమకారులపై తూటాల వర్షం కురిపించారు. ఈ సంఘటనలో మాజేటి సుబ్బారావు, శ్రీపతి పండితారాధ్యుల గిరిలింగం, భాస్కరుని లక్ష్మీనారాయణ, ప్రయాగ రాఘవయ్య, జాష్టి అప్పయ్య అనే ఏడుగురు స్వాతంత్ర సమరయోధులు అమరవీరులయ్యారు. ఇది అప్పట్లో దేశవ్యాప్తంగా సంచలనమైంది. భరతమాత స్వేచ్ఛ కోసం రణరంగంలో కన్నుమూసిన వీరులను స్మరిస్తూ వారు ప్రాణాలు త్యాగం చేసిన ప్రదేశానికి 'రణరంగ చౌక్'గా నామకరణం చేశారు. ఏడుగురు అమరుల త్యాగాలను గుర్తు చేస్తూ 1959లో అప్పటి మున్సిపల్ చైర్మన్ ఆలపాటి వెంకట్రామయ్య ఈ ప్రదేశంలో ఏడు స్తూపాలను ఏర్పాటు చేశారు. తమిళనాడు ముఖ్యమంత్రి కామరాజ్‌నాడార్‌తో ప్రారంభించారు. స్తూపాలకు ముందు అమరవీరుడిని హత్తుకున్నట్టున్న భారతమాత విగ్రహం ఉంటుంది.

**తొలిస్వాతంత్ర సమరయోధుడు 'ఉయ్యాలవాడ'**

బ్రిటిష్ పాలకులపై తిరుగుబాటు చేసిన తొలి స్వాతంత్ర యోధుడు రాయలసీమ ప్రాంతానికి చెందిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి. గిద్దలూరు, కంభం, ఉయ్యాలవాడ, కోవెలకుంట్ల తదితర 70 గ్రామాలకు జయరామిరెడ్డి ఆధిపత్యం వహించేవారు. బ్రిటిష్ పాలకులు రైతువారీ పద్ధతి ప్రవేశపెట్టి జయరామిరెడ్డి ఆధిపత్యాన్ని అణచివేసి నెలనెలా పించన్ మాత్రమే ఇవ్వాలని నిర్ణయించారు. జయరామిరెడ్డికి సంతానం లేకపోవడంతో బంధువు అయిన నరసింహారెడ్డిని దత్తత తీసుకున్నారు. ఈ దత్తత స్వీకారాన్ని బ్రిటిష్ పాలకులు వ్యతిరేకించారు. దాంతో నరసింహారెడ్డి బ్రిటిష్ అధికారులకు ఎదురుతిరిగాడు. శిస్తు చెల్లించనని స్పష్టం చేయడంతో, అతణ్ణి విప్లవకారునిగా ప్రకటించారు. శిస్తు వసూలుకు పంపిన బ్రిటిష్ అధికారిని ఉయ్యాలవాడ మట్టుబెట్టాడు. కొత్తకోట సమీపంలోని కోటలో ఉంటూ బ్రిటిష్ పాలకులను వణికించాడు. భద్రతాదళాల పోషణార్థం, తనను నమ్ముకున్న ప్రజల కోసం బ్రిటిష్ ప్రభుత్వ ఆస్తులను కొల్లగొట్టాడు. 1846లో నరసింహారెడ్డిపై బ్రిటిష్ సేనాని యుద్ధం ప్రకటించి ఓడిపోయాడు. చివరికి ఒక వంటగాడి సహాయంతో ఉయ్యాలవాడను పట్టుకున్నారు. 1847లో కర్నూలు జిల్లా కోవెలకుంట్లలో ప్రజల సమక్షంలో ఆయనను బహిరంగంగా ఉరి తీశారు. ఆ రోజుల్లో ఉయ్యాలవాడ వాడిన ఫిరంగి ఒకటి నేటికీ కొత్తకోట బురుజుపై కనిపిస్తుంది.



**తల్వార్‌తో తలనరికిన నేల**

రజాకార్ల అరాచకాలు నుంచి ప్రజలను రక్షించడానికి కత్తి పట్టిన పోరుబిడ్డ తెలంగాణాలోని వరంగల్ ప్రాంతానికి చెందిన బత్తిని మొగిలయ్య గౌడ్. మొగిలయ్య బతుకంతా పోరుబాట లోనే సాగింది. 1946 ఆగస్టు 8న వరంగల్ తూర్పు కోట ముఖ ద్వారం దగ్గర స్నేహితులతో కలిసి మువ్వన్నెల జెండా ఎగురవేశాడు. తర్వాత తాటివనం దగ్గరకు వెళ్లాడు. మొగిలయ్య ఇంట్లో ఆర్య సమాజ నాయకులు సమావేశమయ్యారని తెలుసుకున్నారు రజాకార్లు. ఖాసీం షరీఫ్ నాయకత్వంలో 200 మంది రజాకార్లు ఆ ఇంటి దగ్గర కాపలా కాశారు. విషయం తెలుసుకున్న మొగిలయ్య ఇంటికి వచ్చీ రావడంతోనే ఇంటి చూరులో దాచిన తల్వార్‌ను అందుకుని రజాకార్లను తెగనరకడం మొదలుపెట్టాడు. మొగిలయ్య మెరుపుదాడితో రజాకార్లు బెంబేలెత్తిపోయారు. కాసేపటికి తేరుకుని, మూకుమ్మడిగా మొగిలయ్యపై దాడికి దిగారు. ఖాసిం షరీఫ్‌పై దాడి చేసేందుకు మొగిలయ్య తల్వార్ పైకెత్తగా దురదృష్టవశాత్తూ తల్వార్ పందిరి గుంజల మధ్య చిక్కుకుంది. ఇదే అదనుగా షరీఫ్ బల్లెంతో మొగలియ్యను పొడిచాడు. విలవిల్లాడుతూ కిందపడిపోయిన మొగలియ్య తన రక్తాన్ని ముఖమంతా పులుముకొని వీరమరణం పొందాడు. మొగిలయ్య తుదిశ్వాస విడిచిన ప్రాంతంలో ఓ పెద్ద రాయిని గుర్తుగా ఉంచారు.

**ఉద్యమకేంద్రం చిట్టినగర్**

స్వాతంత్ర్య ఉద్యమంలో విజయవాడలోని మరుపిళ్ళ చిట్టి కేంద్ర కాంగ్రెస్ కార్యాలయం ప్రత్యేకమైనది. అప్పట్లో కార్మిక నాయకుడిగా ఉండి 'ఆంధ్రజ్యోతి' 'సర్దార్'గా ప్రజల మన్ననలు అందుకున్న మరిపిళ్ళ చిట్టి 1935లో కాంగ్రెస్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఇక్కడి నుంచే ఉద్యమాన్ని నడిపించారు. టంగుటూరు ప్రకాశం పంతులు, అయ్యదేవర కాళేశ్వరరావు వంటి ప్రముఖులు ఇక్కడే ఉద్యమ వ్యూహాన్ని రచించేవారు. స్వాతంత్ర్య ఉద్యమంలో మరుపిళ్ల చిట్టి ధైర్య సాహసాలు ప్రదర్శించారు. ఆయన భార్య భ్రమరాంబ కూడా ఆయనతోపాటు స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారు. బ్రిటిష్ పోలీసులు చిట్టిని, ఆయన భార్య భ్రమరాంబను అరెస్టు చేశారు. ఆ సమయంలో గర్భవతిగా ఉన్న భ్రమరాంబ జైల్లోనే మగబిడ్డకు జన్మనిచ్చింది. ఆ తర్వాతి కాలంలో మరుపిళ్ళ చిట్టి విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యేగా పనిచేశారు. కాంగ్రెస్ కార్యాలయాన్ని మరుపిళ్ళ చిట్టి కేంద్ర కాంగ్రెస్ కార్యాలయంగా పిలిచేవారు. ఆ ప్రాంతాన్ని చిట్టినగర్‌గా పిలుస్తుంటారు. ఇప్పటికీ చిట్టి పేరుతోనే, అదే పాత పెంకుటింట్లో కాంగ్రెస్ కార్యాలయం నడుస్తుండటం విశేషం. ●




# ఆత్మానందము...

బోధోన్యసాధనేభ్యో హి
సాక్షాన్మోక్షైక సాధనం ।
పాకస్య వహ్నివత్ జ్ఞానం
వినా మోక్షో న సిద్ధ్యతి ॥

**తా॥** వంట చెయ్యటానికి అగ్ని ఎట్లా ప్రధాన సాధనం అయి ఉందో అట్లాగే మోక్షాన్ని పొందటానికి ఆత్మజ్ఞానం ముఖ్య సాధనం అయి ఉంది. ఇతర సాధనాలతో పోల్చినప్పుడు గురుబోధ అనే ఆత్మజ్ఞానం ఒక్కటే మోక్షానికి ఉత్తమమైన సాధనం.

**వివరణ...**

దేహమే నేను అనే భ్రాంతిని తొలగించుకొని, ఆత్మే నేను అనే జ్ఞానాన్ని గ్రహించటమే నిజమైన జ్ఞానం అయి ఉంది. గురువు శిష్యునికి జ్ఞానాన్ని ఇవ్వటం అంటే నువ్వే బ్రహ్మవి, నువ్వు దేహానివి కావు, నీ పరమేశ్వరుడు నీ లోనే ఉన్నాడు, నీ ఆత్మని నువ్వు తెలుసుకొని నీ చైతన్యాన్ని నీ సత్ తో కలుపుమని జ్ఞానాన్ని బోధిస్తాడు. అపరోక్ష జ్ఞానాన్ని శిష్యుడు అవగతం చేసుకొనేటట్లు చేస్తాడు.

దేహమే నేను అని అనుకోవటమే అజ్ఞానమని, దాన్నుంచి విముక్తి పొంది జ్ఞానంతో జీవించమని శిష్యునికి గురువు బోధిస్తాడు. చిత్ సత్ తో కలుపటానికి కావలసిన సాధన మార్గాన్ని బోధించి శిష్యుడు సచ్చిదానందాన్ని అనుభవించేటట్లు చెయ్యగలగుతాడు. జ్యోతిర్బ్రహ్మను, నాదబ్రహ్మను, శబ్దబ్రహ్మను, అమృత బ్రహ్మను అనుభవించటానికి కావలసిన సాధన మార్గాన్ని గురువు శిష్యునికి ప్రసాదించి శిష్యుడు తానే బ్రహ్మగా నిలిచేటట్లు చెయ్య గలుగుతాడు. ఇదే ఆత్మజ్ఞానానికి నిజమైన మార్గం.

లోకంలో సాధకునికి కర్మ మార్గం, భక్తి మార్గం, యోగమార్గం అని అనేక మార్గాలు ఉన్నప్పటికి ఆత్మబోధకు, ఆత్మానందానికి జ్ఞానమార్గం ఒక్కటే సరైన దారని ఆది శంకరాచార్యుల వారు ఇక్కడ తెలియజేశారు.

సూర్యుని బొమ్మను చూపించి సూర్యకాంతి వస్తుంది అంటే రాదు కదా.. అదే విధంగా వంటకు కావలసిన పప్పు, ఉప్పు, బియ్యం, కారం, చింతపండు, కాయగూరలు, నూనె వగైరా అన్నీ ఉన్నా తింటానికి కావలసింది తయారు కాదు గదా... అగ్ని లేకపోతే పదార్థాలన్నీ కూడా వాటి పూర్వస్థితి లోనే ఉండిపోతాయి.. పొయ్యి కింద నిప్పుపెట్టి, పదార్థాలను అన్నిటిని తగు పాళ్ళలో ఉపయోగించి వంట చేసినప్పుడే కదా కావలసిన రుచి, తింటానికి పదార్థం లభిస్తుంది. పదార్థాలు పక్వం అవ్వటానికి, ఆహారం తినటానికి నిప్పు ఎంత అవసరం అయిందో అదే విధంగా ఆత్మానందాన్ని అనుభవించటానికి ఆత్మజ్ఞానం కూడా అంతే అవసరం.

తపస్సు, మనో నిగ్రహం, శాస్త్రజ్ఞానం, జ్ఞాన విచక్షణ, వివేకం, శ్రద్ధ మొదలైనవి అన్నీ కూడా పారమార్థిక జ్ఞానాభివృద్ధిని కలిగిస్తాయే కాని.. మోక్షానికి కావలసిన ఆత్మానందాన్ని మాత్రం ఇవ్వలేవు. గురువు ప్రసాదించే ఆత్మజ్ఞానం మాత్రమే ఆ అనుభూతిని, ఆ ఆనందాన్ని ప్రసాదించ గలుగుతాయి. కావున సాధకుడు ఆత్మసాక్షాత్కార వైభవాన్ని గురుజ్ఞానంద్వారా మాత్రమే పొంద గలుగుతాడు. పుస్తకాల్లో ఎన్ని రాసి ఉన్నా జీవించి ఉన్న గురువు ద్వారా ప్రత్యక్షంగా వాటి సాధనలను, సాధక బాధకాలను అవగాహన చేసుకొని అనుభూతిని పొందినప్పుడే సాధకుడు నిజమైన జ్ఞానం ఏమిటో గ్రహించ గలుగుతాడు. ఆత్మను తెలుసుకొన్న వాడికి ఈ జీవితమనే శోక సముద్రాన్ని దాటటం తెలుస్తుంది. పుట్టింది దుఃఖించటానికి కాదు, ఆత్మానందాన్ని అనుభవించటానికి అని తెలుస్తుంది...

॥ ఓం నమః శివాయ ॥

**ఈ క్రింది మెసేజ్ కొద్దిగా పెద్దదే, మీకున్న విలువైన సమయంలో 5 నిమిషాలు సమయం తీరిక దొరికినప్పుడు తప్పకుండ చదవండి. నా స్నేహితుడు ఈ మెసేజ్ పంపినాడు.**

- ☞ పోయిన ధనం మళ్లీ చేరుతుంది.
- ☞ దూరమైన మిత్రుడు చేరువ అవుతారు.
- ☞ భూసంపద మళ్లీ ప్రాప్తిస్తుంది.
- ☞ పోయినవన్నీ మళ్లీ తిరిగి రాబట్టుకోవచ్చు!
- ☞ కాని శరీరం మాత్రం మళ్లీ మళ్లీ రాదు.
- ☞ అందుకే శరీరం ఖలు ధర్మసాధనం అన్నారు.
- ☞ కేవలం శరీరం ఉంటేనే ధార్మికపనులు చేయవచ్చు.
- ☞ శరీరం ఉంటేనే నాలుగు మంచి పనులు చేసే అవకాశం వస్తుంది.
- ☞ శరీరం ఉంటేనే హితవాక్యాలు చెప్పవచ్చు.
- ☞ ఏ పని చేయడానికైనా శరీరం కావాలి.
- ☞ కనుక శరీరమును రక్షించుకోవాల్సింది మానవ జన్మ వచ్చినవాళ్లే.
- ☞ జంతువులకు శరీరం ఉంటుంది కాని వాటికి ఆలోచన ఉండదు.
- ☞ పైగా ఆలోచన కలిగినా దాన్ని అమలు చేయడానికి జంతువుల శరీరం సహకరించదు.
- ☞ బుద్ధి, ఆలోచన ఉండేది మనుష్యులకే. వాటిని అమలు చేసే నైపుణ్యమూ మనుష్యులకే ఉంటుంది. కనుక మనం అందరూ శరీరాన్ని కాపాడుకోవాలి.
- ☞ అతిగా తిన్నా, అతిగా ఆలోచించినా, అతిగా సుఖం కలిగించినా, అతిగా దుఃఖం కలిగించినా, ఏదైనా అతి చేస్తే శరీరం కాస్తా పుటుక్కుమంటుంది.
- ☞ ఇక శరీరం చేజారిపోయాక చేసేది ఏమీ ఉండదు.
- ☞ కనుక ముందు శరీరమును జాగ్రత్తగా చూసుకోవాలి.
- ☞ దీనికి సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింసలను పాటించడమే మహా ఔషధంగా పనికి వస్తుంది.
- ☞ విస్తరి ఆకుని ఎంతో శుభ్రగా ఉంచుకొని నీటితో కడిగి నమస్కారం చేసుకుని భోజనానికి కూర్చుంటాము, భోజనము తినే వరకు ఆకుకు మట్టి అంటకుండా జాగ్రత్త వహిస్తాము. తినిన మరుక్షణం ఆ విస్తరి ఆకును మడిచి, దూరంగా పడేసి వస్తాము,
- ☞ మనిషి జీవితం కూడ అంతే ఊపిరి పోగానే ఊరిబయట పారేసి వస్తారు.
- ☞ విస్తరి ఆకు పారేసినప్పుడు సంతోషపడుతుంది, ఎందుకంటే పోయే ముందు ఒకరి ఆకలిని తీర్చటానికి తను ఉపయోగపడినాను అన్న తృప్తి ఆకుకు ఉంటుంది.
- ☞ విస్తరి ఆకుకు ఉన్న ముందు ఆలోచన భగవంతుడు మనుషులకు కూడా ఇవ్వాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ !
- ☞ సేవ చేసే అవకాశము వచ్చినప్పుడు చేయండి, మరి ఎప్పుడో చెయవచ్చు అనుకొని వాయిదా వేయకండి, ఆ అవకాశము మళ్లీ వస్తుందని అనుకుంటే, కుండ ఎప్పుడైనా పగలవచ్చు. అప్పుడు విస్తరికి ఉన్న తృప్తి కూడ మనకి ఉండదు. ఎంత సంపాదించి ఏమి లాభం ఒక్క పైసా కుడా తీసుక పోగలమా?

మన గురించి 10 మంది మంచిగా చెప్పుకునేట్లు జీవిద్దాం.

– సీతారామరాజు, విజయవాడ

# రాష్ట్ర ప్రభుత్వాలు జానపద కళలను ప్రోత్సహించాలి!

ప్రాచీన జానపద కళలు జీవించేటట్లు చేయడానికి ఎందరో కళాకారులు పూర్వుల కళారాధనకు పునః పునః ప్రాణప్రతిష్ట చేస్తూనే ఉన్నారు. కానీ వారిని ప్రభుత్వం ప్రోత్సహించడం లేదు, సినిమా వ్యామోహంలో పడ్డ ప్రజలు గుర్తించడం లేదు. కానీ పట్టణవాసనలు పొడసూపని గ్రామాల్లో ప్రజలు వీటిని ఆదరిస్తున్నారు.

తోలుబొమ్మలాట, వీధి నాటకం, వీధి భజనలు వంటి వాటిని గ్రామ ప్రజలు ఆదరిస్తూనే ఉన్నారు.

ప్రముఖంగా చెప్పుకోదగిన తోలు బొమ్మలాటలో – తెల్ల తెరను ముందుగా కట్టి, వెనుక కాగడ దీపాల వెలుగులో, తోలుతో తయారుచేసిన బొమ్మలాటను తెల్లవార్లూ ప్రదర్శిస్తూనే ఉన్నారు. ఆదరణ తక్కువగా ఉన్నా, కొన్ని కుటుంబాలు వారసత్వపరంగా వచ్చిన కళను ప్రదర్శిస్తు జీవిస్తున్నారు.

వారికి రామాయణ, భారత కథలు బాగా తెలుసు. తరతరాలుగా శ్రవణం ద్వారానే యీ కథలు విని పాత్రౌచితంగా గొంతునందిస్తున్నారు. ఒక్కొక్క తెరవెనుకగల, నటికి, నటునికీ శ్రవణ పూర్వకంగానే కథాగమనం, సంభాషణల చాతుర్యం, మధ్య మధ్య పాటలూ, జుట్టుపోలుగాడు జంటవంటి హాస్య సన్నివేశాన్ని సందర్భోచిత విరామాల్లో ప్రదర్శిస్తూ, జనం దృష్టి తమపై లగ్నమయ్యేట్లు అవిరామంగా శ్రమిస్తున్నారు.

కానీ నాటకాలూ, సినిమాలూ వారి కళా శ్రమకు అంతరాయం కలిగిస్తున్నప్పటికినీ వారెంత మాత్రం నిస్పృహ చెందడం లేదు.

## తోలు బొమ్మలమే..


దక్షిణాదికి చెందిన నాలుగు రాష్ట్రాల్లోని జానపద కళల్లో తోలుబొమ్మలాట



తోలుబొమ్మలతో పత్తిరమ్మన్



బొమ్మలతో కళాకారిణి అళగమ్మ






ఒకటి. తమిళనాట దీనిని బొమ్మలాట్టం అనే పేరుతో పిలుస్తారు. ఆంధ్రా, కర్ణాటకల్లో ఇది పూర్తిగా అవసాన దశలో ఉన్నరే. తమిళనాట కూడా ఈ కళకు చేటుకాలం దాపురించింది. కన్యాకుమారి, మదురై, తేని, కంచి జిల్లాలు ఒకప్పుడు ఈ కళకు ఆయువుపట్టుగా అలరారాయి. అయితే నేడు ఈ ప్రాంతాల్లోని తోలు బొమ్మల కళాకారులు దయనీయమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నారు.

తమిళ జానపద కళలైన గరగాట్టం, తెరుకూతు, విళ్ళిసై, పురవియాట్టం, కుమ్మియాట్టం, ఒయిలాట్టంలో బొమ్మలాటం (తోలు బొమ్మల ఆట) అత్యంత ప్రాచీనమైనవి. త్రేతాయుగం నుంచి ఈ కళ ఉందని చరిత్రను బట్టి వెల్లడయింది. ఈ కారణం గానే తోలు బొమ్మలాటల్లో ఎక్కువగా రామాయణంలోని ఘట్టాలనే ప్రదర్శిస్తుంటారు. సాంకేతిక పరిజ్ఞానం రాకతో సంప్రదాయక కళలకు గ్రహణం పట్టింది. సినిమాల వల్ల నాటకాలకు, రేడియోల వల్ల పాటకచ్చేరీలకు, టెలివిజన్ వల్ల సినిమాలకు, కాంపాక్టు డిస్కుల వల్ల టీవీలకు గ్రహణం పట్టినట్టే బొమ్మలాట్టం కళకు గ్రహణం పట్టింది. ఒకప్పుడు ప్రజలను ప్రభావితం చేసిన ఈ తోలు బొమ్మలాట కళ అన్ని దక్షిణాది రాష్ట్రాల్లోనూ కొనవూపిరితో కొట్టుమిట్టాడుతోంది. గత 15 సంవత్సరాల వ్యవధిలో రాష్ట్రంలోని ఏ ఒక్క ప్రాంతంలోనూ ఈ బొమ్మలాట్టం జరగలేదని కన్యాకుమారికి చెందిన యాదవ కళాశాలలో బొమ్మలాట్టం కళపై పరిశోధన చేస్తున్న డి. గోవిందరాజ్ తెలిపారు. తమిళ జానపద సాహిత్యంలో తోలు బొమ్మలాట పేరు తోళ్పావై కూతు కాగా వ్యవహారికంలో దీనిని బొమ్మలాట్టంగా ప్రాచుర్యం లభించింది.

## కళాకారుల ఆవేదన

మేం తయారు చేసుకున్న తోలు బొమ్మలను అమ్ముకొని బతకాల్సి వస్తోందని సెల్వి సెల్లవరాజ్ దంపతులు ఆవేదన వ్యక్తం చేస్తే, చిన్నప్పటినుంచి ఈ కళ మీద బతికిన నాకు ఈ బొమ్మలను అమ్ముకోవడం ఇష్టం లేక కేవలం వాటిని ఇళ్ల వద్దకు తీసుకుని వెళ్లి చూపుతూ వారు ఇచ్చే రూపాయో, బియ్యమో







తోలు బొమ్మలాట



తోలు బొమ్మలనాడిస్తున్న త్యాగరాజన్

తీసుకొని కాలం వెళ్లదీస్తున్నానంది 80 ఏళ్ల అళగమ్మ. రెండేళ్ల క్రితం ఢిల్లీలోని భారతీయ సాంకేతిక విజ్ఞాన సమాచార శాఖ డైరెక్టర్ మధురైలో నాలుగు రోజుల సదస్సును ఏర్పాటు చేసి తోలు బొమ్మలాట కళకు పూర్వపు వైబవం తెస్తానని చెప్పి వెళ్లారు. కానీ నేటి వరకూ మమ్మల్ని మా కళను పట్టించుకున్న నాథులే కరువయ్యారు అంది 70 ఏళ్ల పత్తిరమ్మనే అవేదనగా. ఈకళ మీద ఆసక్తి, మమకారం చచ్చిపోని త్యాగరాజన్ (65) మాత్రం మదురైలో జరిగే సాంస్కృతిక సభల్లో, పెళ్లిళ్లు, పుట్టిన రోజు వేడుకల్లో తన బృందాన్ని బతికించుకోవడానికి ఈ తోలు బొమ్మలాటలను ప్రదర్శిస్తున్నారు.

**ప్రభుత్వం ఏమంటోంది? ఏమైనా చేస్తుందా?**

తోలు బొమ్మలాటను తిరిగి బతికించుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం కానీ– కేంద్ర జానపద కళావిభాగం కానీ ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని కన్యాకుమారి జిల్లా యాదవ కళాశాల డీన్ పి. ఎస్. నవరాజ్ ధ్వజం ఎత్తారు. పాండిచ్చేరి వర్శిటీలో జానపద కళల విభాగంలో ప్రొఫెసర్‌గా పని చేస్తున్న వేలు శ్రీనివాసన్ సైతం ఇదే రకమైన స్పందనను తెలిపారు. అయితే వేలు ఈ కళను తిరిగి ప్రజల్లోకి తీసుకొని వెళ్ళడానికి ఒక పరిష్కారాన్ని సూచిస్తున్నారు. అదేవిధంగా క్లిష్టమైన, కొరుకుడు పడని వైజ్ఞానిక సాంకేతిక అంశాలను తోలుబొమ్మలాట ద్వారా ప్రదర్శిస్తే, అటు కళకూ – ఇటు ప్రజలకు దీనిపై అవగాహనా, ఆసక్తులు పెరుగుతాయి. తద్వారా ఈ కళను నమ్ముకున్న కళాకారులకు సైతం లబ్ధి కలుగుతుంది. ఒక్క ముక్కలో చెప్పాలంటే జానపద కళలకు ఆధునికత సంతరింపచేయడం ద్వారా సదరు కళ కనుమరుగు కాకుండా రక్షించవచ్చని ప్రొఫెసర్ వేలు అంటున్నారు. ఈ మేరకు ఢిల్లీలోని ఎన్‌పీఎస్‌టీసీ విభాగం డైరెక్టర్ మనోజ్‌కుమార్‌కు ఒక ప్రాజెక్టును అందచేశామని వేలు చెప్పారు. అసలు జానపద కళ లంటే తెలియని విద్యార్థులకు సైతం అవంటే ఏమిటో, ఎలా ఉంటాయో తెలియచెప్పినవారమవుమని ఆయన అంటున్నారు. అదేవిధంగా అంటువ్యాధులపై అవగాహన కల్గించేందుకు సైతం బొమ్మలాట్టం కళను సమర్థవంతంగా ఉపయోగిచవచ్చు అంటున్నారు.

ఈ జానపద కళలంటే...

కుమ్మియాట్టం – చప్పట్లతో చేసే సంకీర్తనం లేక గానం

గరగాట్టం – నెత్తిన కుండలుంచుకొని చేసే నృత్యం

పురవియాట్టం – గుర్రం బొమ్మను అలంకరించుకుని చేసే డ్యాన్స్

ఒయిలాట్టం – పురుషులు మాత్రమే చేసే నృత్య కళ

తెరుకూతు – వీధి నాటకాలు విళ్ళిసై – గజ్జెలు కట్టిన విల్లుపై రెండు చిన్న కర్రలతో తడుతూ మెలాజీను సృష్టించే కళ మృగ్యమవుతున్నాయ్. ●

SRI RAJARAJESWARI JEWELLERY

The Oldest Jewellery Shop in Pondy Bazaar

81, Pondy Bazar, T. Nagar, Chennai - 600 017.

Phones : 28152387, 28154653

*The Purest Treasurer Mortal Times Afford is Spotless Reputation*



# పరమార్థ కథలు



శ్రీశ్రీశ్రీ విద్యాప్రకాశనందగిరి స్వాముల వారు

## లోకో భిన్నరుచి

అరేబియా దేశములో ఎడారి ప్రదేశము ఎక్కువగా కలదు. అందుచేత అచట వస్తుసామాగ్రిని ఒక చోటినుండి మఱియొక చోటికి చేరవేసికొనుటకు గాడిదలను ఎక్కువగా వాడుచుందురు. ఆ దేశమున మార్కెట్టులలో గాడిదల వ్యాపారము ముమ్మరముగా సాగుచుండును, ఒకనాడు ఒకానొక వృద్ధుడు తన మనుమని వెంటబెట్టుకొని వారి యింటి అవసరముకొఱకై ఒక గాడిదను కొని తెచ్చుటకై తన గ్రామము లోని మార్కెట్టునకు వెళ్ళెను. అతడు తనకు నచ్చిన ఒక గాడిదను ఖరీదు చేసికొని దానిని నడిపించుకొనుచు ఇంటికి తిరిగి వెళ్తుచుండెను.

త్రోవలో కొందఱు జనులు దానిని జూచి వృద్ధునితో నిట్లనిరి"తాతా! ఎంతయో డబ్బు ధారబోసి గాడిదను కొనుక్కొని, దానిని ఉపయోగించుకొనకుండ ఊరక నడిపించుకొని పోవుచున్నావేమి? నీవు వయస్సు చెల్లినవాడవు. నీ మనుమడు చాల పసివాడు. గాడిదను ప్రక్కన బెట్టుకొని ఇరువురును నడచిపోవలసిన గ్రహచారమేమి? ఇద్దఱును దానిపై నెక్కి ఇంటికి పోయిన బాగుగా నుండును!" ఆ వాక్యములను వినిన తత్క్షణమే వృద్ధుడు, తన మనుమని గాడిదపై గూర్చుండ బెట్టి తానుగూడ అతని సరసన పైన గూర్చుండి ప్రయాణమై పోవుచుండెను.

కొంత దూరమేగిన పిదప మఱికొందఱు కనిపించి, వృద్ధునితో నిట్లనిరి"ఓయీ! వెఱ్ఱివాడా! చిన్నగాడిదపై ఇద్దరు ఎక్కి కూర్చొనినచో దానికి భారము కాదా! కాబట్టి నీవు దిగు. పసిపిల్లవాడు ఒక్కడు దానిపై ఎక్కిపోయిన చాలును?" ఆ వాక్యములను వినగానే వృద్ధుడు వారు చెప్పినది సమంజసముగానే ఉన్నదని తలంచి తాను దిగి మనుమని గాడిదపైనే ఉంచి గాడిదను నడిపించుకొని పోవుచుండును.

ఇట్లు కొంతదూర మేగగా, త్రోవలో ఇక కొందఱగుపించి "ఓయీ వెఱ్ఱితాతా! ఇదేమి పని! వృద్ధుడవై, బలహీనుడవై కాటికి కాళ్ళు జాచుకొని అశక్తుడవై యున్న నీవు నడచుట యేమి? ఆరోగ్యవంతుడుగా నున్న నీ మనుమడు పైకెక్కి కూర్చొనుట యేమి? ఇదెక్కడి న్యాయమ కాబట్టి అతనిని క్రిందకు దింపి నీవు పైకెక్కి ప్రయాణించుము. లేకున్న దారిలోనే అలసటవచ్చి పడిపోదువు" అని పలికిరి. ఆ వాక్యములను వినగానే వృద్ధుడు తన దౌహిత్రుని క్రిందకు దింపి తాను పైకెక్కి ప్రయాణించుచుండెను.

ఇంతలో మఱికొందఱగుపించి తాతగారూ! 'ఎంతో ఖర్చు పెట్టి గాడిదను కొనుక్కొని ఇద్దఱూ పై కెక్కి కూర్చోనకుండ ఒకరిని క్రింద నడిపించుకొని పోవుచున్నావేమి? మీ యిద్దరి బరువు దానికొక లెక్కా" అనీ చెప్పి వెడలిపోయిరి. తోడనే వృద్ధుడు తన మనుమనికూడ పైకెక్కించు కొని పయనమై పోవుచుండెను.

కొంతసేపటికి దారిలో కొంద రాదృశ్యమును జూచి "తాతా! గాడిద చాలసేపు మీ యిద్దరిని మోసినది. కాబట్టి మీరున్ను దానిని కొంతసేపు మోయుట న్యాయము, ధర్మము" అని చెప్పి వెళ్ళిపోయిరి. ఆ వాక్యములోని సారాంశమును గమనించి వృద్ధుడు వెంటనే క్రిందకు దిగి మనుమనికూడ దింపి, గాడిదను క్రిందపడవేసి కాళ్ళుకట్టి ఒక కట్టకు వ్రేలాడదీసి యిరువురును దానిని మోసుకొని పోవదొడంగిరీ, జనులది చూచి పకాపకా నవ్వసాగిరి.

ఈ విధముగ దారి పొడుగునా ఒక్కొక్కరు ఒక్కొక్క వాక్యము చెప్పుచుండ దాని ప్రకారము ఆచరించుచు పోయిన ఆ గ్రామస్తుడగు వృద్ధుడు చివరకు జనులలో నగుబాటుపాలయ్యెను.

కావున అధ్యాత్మక్షేత్రమున చరించు సాధకుడు దారిన పోవు జనులందఱియొక్క సలహాలను పాటించుచు పోయినచో, తుదకు అశాంతిపాలై పోవును. కావున అనుభవజ్ఞుడగు సద్గురువుయొక్కయు, సచ్ఛాస్త్రముల యొక్కయు ఆదేశము ప్రకారము నడుచుకొనిన మాత్రము చాలును. లోకులందరిని ఎవరును మెప్పించలేరు. మహర్షుల వాక్యమే, సచ్ఛాస్త్రముల ఆదేశమే ముముక్షువులకు శరణ్యము.

**నీతి:–** లోకులు భిన్న భిన్న భావములు కలవారై యుందురు. కాబట్టి ముముక్షువగు సాధకుడు మహాత్ముల ఆదేశము ప్రకారమే నడచుకొనవలెనేకాని జనసామాన్యము యొక్క దృష్టి ననుసరించి కాదు. ●






# ఎందరో మహానుభావులు

జమ్‌షెడ్జీ నస్సర్వాన్జీ టాటా జర్మనీకి పనిమీద ప్రయాణం పెట్టుకున్నారు. అప్పట్లో ఓడ ప్రయాణం. ఆయన తన మొదటి తరగతి క్యాబిన్ తలుపు ముందు నిలబడి చూస్తున్నారు. కింది అంతస్తులో హడావుడిగా ఉండడాన్ని ఆయన గుర్తించి, ఏమిటని అడిగారు.

భారతీయ మహా సాధుపుంగవులు "స్వామి వివేకానంద" ఓడలో కింద ఉన్నారని చెప్పారు.

అంతే ఎంతో ఉత్సాహంగా, జెఎన్ టాటాగారు స్వామివారి దగ్గరికి వెళ్లారు. స్వామి వివేకానంద ఆ మహా పారిశ్రామికవేత్త గురించి ముందే విని ఉన్నారు. ఓడ ప్రయాణం కదా. తాపీగా వారిమధ్య సంభాషణ కొనసాగింది. టాటాగారు తన జర్మనీ ప్రయాణం ఎందుకన్నది చెప్పారు.





"నేను మన దేశంలోని వివిధ ప్రాంతాల మట్టి నమూనాల సంచులను తీసుకుని జర్మనీలో పరీక్షించే నిమిత్తం తీసుకుపోతున్నాను. ఎక్కడ తవ్వితే ఇనుమును లాభసాటిగా సేకరించగలమో తెలుసుకుని ఆపని మొదలుపెట్టాలి అని అనుకుంటున్నాను" అని చెప్పుకున్నారు.

అది విన్న స్వామి చిరునవ్వు నవ్వి "బాగుంది. మీరు తీసుకువెళ్లే సంచుల్లో ఇనుప ఖనిజం సమృద్ధిగా ఉన్న మట్టి నమూనాలు ఉంటే మాత్రం, ఆ జర్మనులు నిజం చెబుతారా? ఇక్కడ మనమో విషయాన్ని గమనించుకోవాలి.

ఏ యూరప్ దేశం కూడా బలమైన, లోహ సమృద్ధిని, ఆర్థిక స్వాతంత్ర్యాన్ని, స్వయంసమృద్ధిని సాధించిన భారతదేశాన్ని చూడాలనుకోదు.

మీ దగ్గరి నమూనాల్లో ఇనుప ఖనిజం సమృద్ధిగా ఉన్నా ఆ యూరప్ దేశాల వారు ఆ విషయం చెపుతారని అనుకోను. వారు మీలో అపనమ్మకాన్ని, నిరాశను కలిగించాలని చూస్తారు."

అప్పటికే ఎన్నోసార్లు యూరప్ సంస్థలతో వ్యక్తులతో మాట్లాడి ఉన్న జెఎన్ టాటాగారికి ఈ విషయంలో అనుమానం ఉంది.

కాబట్టే వెంటనే ఏమీ అనలేకపోయారు. స్వామి వివేకానంద "మీరే మట్టి నమూనాలను పరీక్షించడం, లోహాన్ని మరింత లాభసాటిగా సేకరించేందుకు కావలసిన పరిశోధనలు నిర్వహించే ప్రయత్నాలు ఎందుకు చేయకూడదు. మెరికల్లాంటి కొందరు మన భారత యువకులకు శిక్షణ ఇచ్చే ప్రయత్నాలు ఎందుకు చేయకూడదు? అందుకు కావలసిన అన్ని అత్యంత ఆధునిక సదుపాయాలతో ఒక మంచి కళాశాలను ఏర్పాటు చేయవచ్చు కదా.

ఇప్పుడది వ్యర్థం, అనవసర భారం కూడా అనిపించవచ్చును.

కానీ, ముందు ముందు మంచి ఫలితాలను సాధించగలుగుతాం.

యూరప్ ట్రిప్పులకు అయ్యే బోలెడు ఖర్చు తగ్గుతుంది. నమూనాలను దేశంలోనే పరీక్షించే వెసలుబాటు ఉంటే, మీరు తొందరగా పరీక్షలు చేయించుకుని నిర్ణయాలు వేగంగా తీసుకోగలుగుతారు. సరిగ్గా పరీక్షించారో లేదోననే అనుమానంతో, ఒకరు కాదంటే మరొకరి దగ్గరకు నమూనాలు పట్టుకుని ఇప్పటిలా పరుగులు తీసే ప్రయాస మీకు తప్పుతుంది." అన్నారు.

జెఎన్ టాటాగారిలో సానుకూలతను పసిగట్టిన స్వామి వివేకానంద "మీరు మైసూర్ మహారాజావారు శ్రీ హెచ్ఆర్‌హెచ్. చామరాజ వడయార్ గారిని సంప్రదించండి. బ్రిటీష్‌వారికి సామంతులుగా ఉన్నప్పటికి ఆయన కచ్చితంగా ఈ విషయంలో మీకు అన్నివిధాల సహాయపడతారు. హెచ్ఆర్‌హెచ్. చామరాజ వడయార్ ఎంత ఉదారులంటే, నా చికాగో యాత్రకు కావలసిన మొత్తాన్ని ఆయనే సహాయంగా అందించారు" అని చెప్పారు.

జెఎన్ టాటాగారు భారత్‌కు తిరిగి వస్తూనే తిన్నగా వెళ్లి మైసూర్ మహారాజా వారిని కలిశారు. చామరాజ వడయార్ ఆయన్ని ఏమాత్రం నిరాశ పరచలేదు. ఆలోచనను గొప్పగా స్వాగతించారాయన. టాటా కోరుకున్న పరిశోధన లకు కావలసిన సౌకర్యాలతో, ఒక ప్రతిష్ఠాత్మక కాలేజీని ఏర్పాటు చేయడానికి 370 ఎకరాల భూమిని కేటాయించేశారు. అట్లా ఆ ముగ్గురు భరతమాత ముద్దుబిడ్డల పుణ్యాన వెలసిన దేవాలయం 'ది ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్'.

భగవంతుడు కొంతమందిని కారణజన్ములుగా పుట్టిస్తారు.

వారిని మనం ప్రాతఃస్మరణీయులుగా గుర్తుంచుకోవాలి.

– యం.వి.శర్మ


## ప్రముఖాంధ్ర అభిమానులకు ఆహ్వానం, అభ్యర్థన!

ప్రముఖాంధ్ర గత 28 సంవత్సరాలుగా నిరాటంకంగా వస్తూనే వుంది. ఎందరో అభిమానులు ఏ పరిమాణంలో సహాయం అందించాలని ఫోన్లు చేస్తున్నారు? 'వేలు'గా ఇవ్వ అవకాశం లేని అభిమానులున్నామంటున్నారు.

అలాటి మహోదయులకు, మహా హృదయులకూ పరిమితి లేదు, పరిధి లేదు. మీ శక్తికి తగినట్లు, మీ మనసుకు తోచినట్లు సహాయ సహకారము లందచేయండి! ప్రతా ఒక్క నీటిబొట్టూ కూడితేనే ప్రవాహమవుతుందీ, జీవనదీ అవుతూంది. చేరిన ప్రతీ నీటిబొట్టునూ దాచుకొని సాగరం తిరిగి మేఘమై, మేఘం వర్షమై చినుకు చినుకుగా భువినెలా సస్యశ్యామల కోమలం చేస్తూ పంటలను పండిస్తూందో – మేమూ అలానే మీ ప్రతీ 'రూక'నూ ప్రముఖాంధ్రుల భాషా సేవకే వినియోగిస్తాం. 'ప్రముఖాంధ్ర'ను పంట పొలంగా చేసి, తెలుగు అక్షర విత్తులను పండిస్తాం. ఇదే మా వినతి! ఇదే మా అభ్యర్థన. ఇదే మా హృదయపూర్వక ఆహ్వానం. పోస్టు ద్వారా ఉత్తరాలు వ్రాసి ఉన్న డబ్బులను కూడా హరింపచేయలేం. గ్రహించండి.

**రూ. 1001, 2001, 5001, 10,001, 25,001, 50,001 మీ ఇష్టం ఎంతైనా**

ప్రముఖాంధ్ర బ్యాంక్ వివరాలు :

| | | |
|---|---|---|
| Account Name | : | PRAMUKHANDHRA |
| Account No | : | 20011102592 |
| Bank | : | BANK OF MAHARASTRA, T.NAGAR |
| IFSC Code | : | MAHB 0000450 |

**ప్రముఖాంధ్ర**
64, తంబయ్యరెడ్డి వీధి, వెస్ట్‌మాంబళం, చెన్నై – 33.
మొబైల్ : 98400 48941



# అశ్వత్థవృక్షం:

**మూలతో బ్రహ్మ రూపాయ మధ్యతో విష్ణు రూపిణీ!**
**అగ్రత శ్శివ రూపాయ వృక్ష రాజాయతే నమః!**

అశ్వత్థ వృక్షం త్రిమూర్తి స్వరూపం. అంతే కాకుండా అశ్వత్థమ్ వృక్షం సర్వదేవతా స్వరూపం.

ఈ వృక్షమును ఒక్క శనివారము మాత్రమే ముట్టుకోవచ్చును. అమావాస్య నాడు ఈ అశ్వత్థ వృక్షానికి శక్తి కొలది అనగా 21, 108 ప్రదక్షిణలు చేసి పూజించిన సర్వాభీష్ట సిద్ధి కలుగుతుంది.

విష్ణు సహస్ర నామం పఠిస్తూ ప్రదక్షిణ చేయవచ్చు. మౌనంగా ప్రదక్షిణ చేస్తే అమిత ఫలం లభిస్తుంది.

ఉదక కుంభం (నీళ్ళ చెంబు) తీసుకొని గర్భిణీ స్త్రీలా మందగతితో ప్రదక్షిణ చేసినచో అశ్వమేధ యాగం చేసిన ఫలితం లభిస్తుంది...

రావి చెట్టును పూజించుట వలన కలుగు ఫలితములు.

అశ్వత్థ వృక్షంలో సర్వదేవతలూ ఉంటారు. దాని మహాత్మ్యం గురించి బ్రహ్మాండపురాణములో నారదుడు వివరించెను. అశ్వత్థమే నారాయణస్వరూపము. ఆ వృక్షం యొక్క:

**మూలము - బ్రహ్మ**

**దాని మధ్య భాగమే - విష్ణువు**

**దాని చివరి భాగము - శివుడు**

కనుక దానిని పూజిస్తే త్రిమూర్తులను పూజించినట్లే.

ఈ త్రిమూర్తులు దక్షిణ, పశ్చిమ, ఉత్తర దిక్కుల లోని కొమ్మలలో ఉంటారు. తూర్పు దిక్కునగల కొమ్మలలో ఇంద్రాదిదేవతలు, సప్తసముద్రాలు, అన్ని పుణ్య నదులు ఉంటాయి.

దాని వేర్లలో మహర్షులు, గోబ్రాహ్మలు, నాలుగు వేదాలు ఉంటాయి. అశ్వత్థ వృక్షాన్ని ఆశ్రయించి అష్టవసువులు, ఏకాదశ రుద్రులు, ద్వాదశాదిపతులు, దిక్పాల కులు ఎల్లప్పుడు ఉంటారు.

అశ్వత్థ వృక్షం మూలములో 'అ' కారము, మానులో 'ఉ ' కారము, అదిఇచ్చే పళ్ళలో 'మ' కరము, వెరసి ఆ వృక్షమంతా ప్రణవస్వరూపమే. అశ్వత్థ వృక్షం సాక్షాత్తు కల్పవృక్షము.

## ప్రదక్షణ మరియు పూజించు విధానము:

ముందుగా అశ్వత్థ వృక్షాన్ని దర్శించి దానిని చేతితో తాకి (శనివారం మాత్రమే తాకాలి) ఈ క్రింది అశ్వత్థ వృక్ష స్తోత్రమును పఠించాలి.

## అశ్వత్థవృక్ష స్తోత్రం:

**మూలతో బ్రహ్మరూపాయ**
**మధ్యతో విష్ణురూపిణే**
**అగ్రత శ్శివరూపాయ**
**వృక్షరాజయతే నమః**

అశ్వత్థ వృక్ష ప్రదక్షిణ చైత్ర, ఆషాఢ, పుష్య మాసాలలో చేయరాదు. గురు,శుక్ర మౌఢ్యాలలో చేయరాదు. కృష్ణపక్షంలో అశ్వత్థ వృక్ష ప్రదక్షిణ ప్రారంభించరాదు. ఆది, సోమ, శుక్రవారాలలో, గ్రహణ మరియు సంక్రమణ సమయాల్లో, నిషిద్ధ సమయాల్లో, రాత్రి భోజనముచేసి యీ వృక్షాన్ని సేవించరాదు.

మౌనంగా లేదా గురునామము లేదా విష్ణుసహస్ర నామమును చదువుతూ నెమ్మదిగా ప్రదక్షణలు చేయాలి. ప్రతి ప్రదక్షణానికి ముందు అలాగే చివర అశ్వత్థ వృక్షానికి నమస్కారించాలి.

## అశ్వత్థ వృక్ష పూజా ఫలము..?

అశ్వత్థ వృక్షానికి రెండులక్షల ప్రదక్షణాలు చేస్తే సర్వపాపాలూ నశించి నాలుగుపురుషార్థాలు సిద్ధిస్తాయి.

బిడ్డలు కలగాలన్న సంకల్పముతో ప్రదక్షణలు చేస్తే తప్పక కలుగుతారు.

శనివారంనాడు అశ్వత్థ వృక్షాన్ని చేతితో తాకి మహామృత్యుంజయ మంత్రమును జపిస్తే మృత్యుభయం పోతుంది. అలాగే శనివారంనాడు అశ్వత్థ వృక్షాన్ని చేతితోతాకి ఈ క్రింది శనైశ్చర స్తోత్రమును పఠించిన శనిదోషం తొలగిపోతుంది.

## అశ్వత్థ వృక్షం క్రింద చెప్పవలసిన శనైశ్చర స్తోత్రం..?

**కోణస్థః పింగళో బభ్రుః కృష్ణో రౌద్రాంతకోయమః**
**శౌరీ శ్శనైశ్చరో మందః పిప్పిల దేవ సంస్తుతః**

గురువారం, అమావాస్య కలసి వచ్చినరోజున అశ్వత్థ వృక్షం క్రింద వేదవిప్రునికి భోజనము పెడితే కోటిమంది బ్రాహ్మణులకు సమారాధన చేసిన ఫలితముంటుంది.

గురువారం, అమావాస్య కలసి వచ్చినరోజున అశ్వత్థ వృక్షనీడలో స్నానమాచరించిన మహాపాపములు తొలగును.

అశ్వత్థ వృక్షం క్రింద చదివిన గాయత్రి మంత్రజపం నాలుగు వేదాలు చదివిన ఫలితాన్ని ఇస్తుంది. అశ్వత్థ వృక్షాన్ని స్థాపిస్తే నలభైరెండు తరాలవారికి స్వర్గం లభిస్తుంది. ●



*108రూపాలలో మహా గణపతులు ఎంతటి కష్టాలైనా తొలగించే మహామహిమాన్వితమైన సంకట నాశన గణేశ స్తోత్రం ప్రతిరోజూ కనీసం 4 సార్లు అయినా, 6 నెలలు పాటు భక్తి శ్రద్ధ, విశ్వాసాలతో పఠిస్తే గణేశుని విశేష అనుగ్రహం కలుగుతుంది.*

**ఒక చిన్న మనవి :**

మనలో చాలామందికి పురాణ, ఇతిహాసాలు తెలియకపోవచ్చు, శాస్త్రాలలో చెప్పిన ధర్మ మార్గాలు తెలియకపోవచ్చు, మన సంస్కృతి సాంప్రదాయాలు తెలియకపోవచ్చు, మన పండుగల విశిష్టత తెలియకపోవచ్చు, అందుకు ఎన్నో కారణాలూ ఉండవచ్చు, కానీ నేర్చుకుని, ఆచరించడానికి వయోపరిమితి లేదు, తెలుసుకోవాలన్న తృష్ణ, జిజ్ఞాస ఉంటే చాలు, అందుకే ముందుగా మనం తెలుసుకునే ప్రయత్నం చేసి, మన భావితరాల వారికైనా ఇవన్నీ తెలిసేలా చేయవలసిన కర్తవ్యం మనదే, ఏదీ ఆలస్యం కాదు, అందరమూ తెలుసుకుని, ఆచరించే ప్రయత్నం చేద్దాం, మీరంతా ఆచరిస్తారనే ఆశిస్తున్నాను, నాకు తెలిసినవి, నాకు కనిపించే మంచి విషయాలు సేకరించి పోస్ట్ చేస్తున్నాను, మనందరికీ భగవంతుని అనుగ్రహం కలుగుతుందని ఆకాంక్షిస్తూ.

# 108 రూపాలలో మహా గణపతులు

**1. ఏకాక్షర గణపతి:**

ప్రాతర్భుజాష్ఘ్నయదం ఖలు భక్త శోక
దావానలం గణ్విభుం వరకుంజరాస్యమ్
అజ్ఞాన కానన వినాశన హవ్యవాహం
ఉత్సాహ వర్ధనమహం సుతమీశ్వరస్య

**2. మహా గణపతి:**

భిభ్రాణోబ్జక బీజాపూరక కదా దంతేక్షు బాణైస్సమం
భిభ్రాణో మణికుంభశాలి కణిశం పాశంచ వక్త్రాంచితం
గౌరంగ్యారుచి రారవిందయుతయా దేవ్యాసనాధాంతిక:
శోణాంగ శ్శుభమాతనోతుభవతాం నిత్యం గణేశో మహాన్

**3. బాల గణపతి:**

కరస్థ కదలీచూత పనసేక్షు కపిత్థకం
బాలసూర్యప్రభందేవం వందే బాలగణాధిపం

**4. తరుణ గణపతి:**

పాశాంకుశాపూస కపిత్థ జంబూ
ఫలం తిలాం చేక్షు మపిసవ హస్తై:
ధత్తే సదాయ స్తరుణారుణాంభ:
పాయాత్సయుష్మాన్ తరుణో గణేశ:

**5. విఘ్నరాజ గణపతి:**

విఘ్నరాజావతారశ్చ శేషవాహన ఉచ్చతే మమతాసుర
సంహర్తా విష్ణు బ్రహ్మేతివాచక:

**6. సిద్ధి గణపతి:**

ఏకదంతం చతుర్హస్తం పాశాంకుశ ధారిణమ్ అభ
యంచవరదం హస్తైర్ద దానమూషకధ్వజమ్

**7. బుద్ధి గణపతి:**

త్రయీమయాఖిలం బుద్ధిధాత్రే
బుద్ధి ప్రదీపాయ సురాధిపాయ ।
నిత్యాయ సత్యాయచ నిత్యబుద్ధే
నిత్యం నిరీహాయ నమోస్తు నిత్యమ్ ॥

**8. లక్ష్మీ గణపతి:**

బిభ్రాణశ్శుక బీజపూర కమలం మాణిక్య
కుంభాంకుశాన్
పాశం కల్పలతాంచ బాణకలికా ప్రోత్సస్సరో నిస్సర:
శ్యామో రక్త సరోరుహేణ సహితో దేవీ చ యస్యాంతికే
గౌరాంగో వరదాన హస్తకమలో లక్ష్మీగణేశో మహాన్



**9. సంతాన లక్ష్మీ గణపతి:**

శరణం భవదేవేశ సంతతిం సుదృఢాంకురు ।
భవిష్యంతియే పుత్రామత్కులే గణనాయక: ॥

**10. దుర్గా గణపతి:**

తప్తకాంచన సంకాశం శ్చాష్ట మహత్తను: ।
దీప్తాంకుశం శరం చాక్షం దంతం దక్షే వహన్కరై: ॥

**11. సర్వశక్తి గణపతి:**

ఆలింగ్య దేవీం హరితాం నిషణ్ణాం
పరస్పరాశ్లిష్టకటీ నివేశం
సంధ్యారుణం పాశసృణీం వహస్తం
భయాపహం శక్తి గణేశ మీఢే

**12. విరివిరి గణపతి:**

సుసిద్ధాదం భక్తిజనస్యదేవ సకామిదా మామిహ
సౌఖ్యదంతం ।
అకా మికాగాం భవబంధహరం గజాననం
భక్తియుతం భజామ ॥

**13. క్షిప్ర గణపతి:**

దంతం కల్పలతా పాశ రత్నకుంభోప శోభితం బంధూక
కమనీయాంగం ధ్యాయేత్ క్షిప్ర వినాయకం

**14. హేరంబ గణపతి:**

అభయ వరద హస్త: పాశదంతాక్షమాల:
పరశుమధ త్రిశీర్షం ముద్గరం మోదకం చ విదధతు
నరసింహ: పంచమాతంగ వక్త్ర: కనక రుచిర వర్ణ:
పాతు హేరమ్బ నామా

**15. నిధి గణపతి:**

విచిత్ర రత్నై: ఖచితం సువర్ణ సమ్భూతకంగుహ్యమయా
ప్రదత్తమం ।
తధాంగులీష్వంగులికం గణేశ చిత్తేన సంశోభయ
తత్పరేశ

**16. వక్రతుండ గణపతి:**

స్వర్ణవర్ణ చతుర్బాహుం బ పాశాంకుశధరం విభుం ।
ఆమ్రపాత్ర స్వదంతంచ బ శక్తియుతం విచింతయేత్

**17. నవనీత గణపతి:**

దానాయ నానావిధ రూపకాంస్తే గృహాణ
దత్తాన్మనసామయావై ।
పదార్ధ భూతాన్ స్థిర జంగమాంశ్చ హేరమ్బమాం
తారయ మోహభావాత్ ॥

**18. ఉచ్ఛిష్ట గణపతి:**

లీలాబ్జం దాడిమం వీణాశాలి గుంజాక్ష సూత్రకం దధ
దుచ్ఛిష్ట నామాయం గణేశ: పాతు మేచక:

**19. హరిద్రా గణపతి:**

హరిద్రాభం చతుర్బాహుం హరిద్రా వదనం ప్రభుమ్
పాశాంకుశధరం దేవం మోదకం దంతమేవచ
భక్తాభయ ప్రదాతాం వందే విఘ్న వినాశనమ్

**20. మోదక గణపతి:**

నాదబిందు కళాత్మకం వరనారదాది సుపూజితం ।
మోదక ఫలదాయకం ప్రమోదవదన వినాయకం ॥

**21.మేధా గణపతి:**

సకలభాగ్య వశంకరం వర సాధు సజ్జన సంహితం
అఖిలదేవ ప్రదాయకం మమ ఆత్మరక్ష వినాయకం

**22.మోహన గణపతి:**

రక్ష రక్ష గణాధ్యక్ష రక్షత్రైలోక్య రక్షక
భక్తానాం అభయంకర్తా త్రాతాభవ భవార్ణవాన్

**23.త్రైలోక్య మోహన గణపతి:**

గదా బీజాపూరే ధను: శూలచక్రే సరోజత్పలే
పాశాధాన్య ప్రదంతారి కరై: సందధానం
స్వశుండాగ్ర రాజం । మణి కుంభ
మంగాధి రూఢం స పత్న్యా ॥

**24. వీర గణపతి:**

భేతాళ శక్తి శరకార్ముక ఖేటఖడ్గ
ఖట్వాంగ ముద్గర గధాంకుశ ముద్వహస్తం వీరం గణేశ
మరుణం సతతం స్మరామి

**25. ద్విజ గణపతి:**

యం పుస్తకాక్ష గుణ దండకమండలు
శ్రీవిద్యోతమాన కరభూషణమిందు వర్ణం
స్తంబేర మానన చతుష్టయ శోభమానం
త్వాం యః స్మరే ద్వ్రిజ గణాధిపతే సధన్యః ॥

**26. ఋణవిమోచన గణపతి:**

సృష్ట్యా బ్రహ్మణా సమ్యక్ పూజితః ఫలసిద్ధయే
సదైవ పార్వతీపుత్రః ఋణనాశం కరోతుమే

**27. సంకష్టహర గణపతి:**

ప్రణమ్య శిరసాదేవం గౌరీపుత్రం వినాయకం
భక్తావాసం స్మరేన్నిత్యంమాయుష్కారమార్థ సిద్ధయే

**28. గురు గణపతి:**

ప్రవరం సర్వదేవానాం సిద్ధినాం యోగినాం గురుం ।
సర్వస్వరూపం సర్వేశం జ్ఞానరాశి స్వరూపిణమ్ ॥
అవ్యక్తమక్షరం నిత్యంసత్యమాత్మ స్వరూపిణం ।
వాయుతుల్యంచ నిర్లిప్తం చాక్షతం సర్వసాక్షిణం ॥

**29. స్వర్ణ గణపతి:**

వందే వందారుమందార,
మిందు భూషణ నందనం ।
అమందానంద సందోహ,
బంధురం సింధురాననమ్ ॥

**30. అర్క గణపతి:**

మూషారూఢం లంబసూత్రం సర్పయజ్ఞోపవీతినల ।
విషాణం పాష కమలం మోదకంచ కరైధృతం ॥

**31. కుక్షి గణపతి:**

సరోజన్మన భూషాణాం భరణోజ్వలహస్త తన్వ్యా సమా
లింగితాంగాం। కరీంద్రాననాం చంద్ర చూడం త్రినేత్రం
రక్తకాంతిం భజేత్తం ॥

**32. పుష్టి గణపతి:**

ఏకదంతం మహాకాయం లంబోదరం గజాననం ।
విఘ్ననాశకరం దేవం హేరంబం ప్రణమామ్యహం ॥

**33. వామన గణపతి:**

లంబోదరం మహావీర్యం నాగయజ్ఞోపశోభితం ।
అర్ధచంద్రధరం దేవం విఘ్నవ్యూహం వినాశనం ॥

**34. యోగ గణపతి:**

యోగరూఢో యోగ పట్టాభిరామో
బాలార్కభశ్చేంద్ర నీలాంశుకాఢ్యః
పాశాక్ష్వక్షాన్ యోగదండం దధానో
పాయాన్నిత్యం యోగ విఘ్నేశ్వరో నః

**35. నృత్య గణపతి:**

పాశాంకుశాపూప కుఠార దన్త చంచత్కరం
వచరుతరాంగులీయం
పీతప్ రథం కల్పతరో రధస్థం భజామి నృత్తైక పదం
గణేశం

**36. దూర్వా గణపతి:**

దూర్వాంకురాన్వై మనసా ప్రదత్తాం
స్త్రిపంచపత్రైర్యుతకాంశ్చ స్నిగ్ధాన్ ।
గృహాణ విఘ్నేశ్వర సంఖ్యయా త్వం హీనాంశ్చ
సర్వోపరి వక్రతుండ ॥

**37. అభీష్టవరద గణపతి:**

నమస్తే వేద విదుషే నమస్తే వేద కారిణే ।
కమన్యం శరణం యామః కోను నః
స్వాద్భయాపహః ॥

**38. లంబోదర గణపతి:**

లంబోదరావతారో వైక్రోధాసుర నిబర్హణః
శక్తిబ్రహ్మ ఖగః సద్యత్ తస్యధారక ఉచ్యతౌ ॥

**39.విద్యా గణపతి:**

భక్త ప్రియాయ దేవాయ నమో జ్ఞాన స్వరూపిణే ।
నమో విశ్వస్యకర్త్రేతే నమస్తత్పాలకాయచ ॥

**40. సరస్వతీ గణపతి:**

వాగీశాద్యా స్సుమనసః సర్వార్థానాముపక్రమే
యంనత్వాకృత కృత్యాస్స్యుః
తం నమామి గజాననమ్ ॥

**41. సంపత్ గణపతి:**

పక్వచూత ఫలపుష్ప మంజరీచేక్షుదండ తిలమోదకైస్సహ
ఉద్వహన్ పరశుమస్తుతే నమః శ్రీ సమృద్ధియత
హేమపింగళః

**42. సూర్య గణపతి:**

హిరణ్యగర్భం జగదీశితారరమృషిం పురాణం
మండలస్థం ।
గజాననం యం ప్రవిశన్తిసంతస్తత్కాలయోగైస్త
మహం ప్రపద్యే ॥

**43. విజయ గణపతి:**

శంఖేక్షు చాప కుసుమేషు కుఠారదంత
పాశాంకుశైః కళమమంజరికా సనైధైః
పాణిస్థితైః పరిసమావృత భూషణ శ్రీః

**44. పంచముఖ గణపతి:**

గణేశాయ ధామ్నే పరేశాయ తుభ్యం సదానంద
రూపాయ సర్వార్తిగాయ ।
అపారస్వరూపాయ దేవాధిదేవ నమస్తే ప్రభో భక్త
సంరక్షకాయ ॥

**45. నీలకంఠ గణపతి:**

వినాయకం నాయకమౌక్తికం త్రయీ హారావళే
రావళితం భుజంగమైః ।
పినాకిజం నాకిజనేద్య మంహసాం నివారణం
వారణ్వక్త్ర మాశ్రయే ॥

**46. గాయత్రి గణపతి:**

యజ్ఞోపవీతం త్రిగుణస్వరూపం సౌవర్ణమేవం
హ్యహినాధ భూతం ।
భావేనదత్తం గణనాథతత్వం గృహాణ భక్తోద్ధృతి
కారణాయ ॥

**47. చింతామణి గణపతి:**

కల్పద్రుమాధః స్థితకామధేయం ।
చింతామణిం దక్షిణపాణి శుండమ్ ।
బిభ్రాణ మత్యద్భుత చిత్రరూపం ।
యః పూజయేత్తస్య సమస్త సిద్ధిః ॥

**48. ఏకదంత గణపతి:**

అగజానన పద్మార్కమ్ గజానన మహర్నిశం అనేక
దం తం భక్తానాం ఏకదంతం ఉపాస్మహే

**49. వికట గణపతి:**

వికటోనామ విఖ్యాతః కామాసుర విదాహకః ।
మయూర వాహనశ్చాయం సౌరబ్రహ్మధరః స్మృతః ॥

**50. వరద గణపతి:**

వరదాభయ హస్తాయ నమః పరశుధారిణే ।
నమస్తే సృణిహస్తాయ నాభివిశేషాయతే నమః ॥

**51. వశ్య గణపతి:**

విఘ్నేశ వీర్యాణి విచిత్రకాణి వన్దే జనైర్మాగధకైః స్మృతాని।
శ్రుత్వాసమత్తిష్ఠ గజానన త్వం బ్రహ్మేజగన్మంగళకం
కురుష్వ ॥

**52. కుల గణపతి:**

శుండావిభూషార్థమనన్తఖేలిన్ సువర్ణజం కంచుకమా
గృహాణ ।
రత్నైశ్చయుక్తం మనసామయాయ ద్ధతం ప్రభోతత్సఫలం
కురుష్వ ॥

**53. కుబేర గణపతి:**

రత్నైః సువర్ణేన కృతాని గృహాణచత్వారి మయాప్రకల్ప్య।
సమ్భూషయ త్వం కటకాని నాథ చతుర్భుజేషు వ్యాజ
విఘ్నహారిన్ ॥

**54. రత్నగర్భ గణపతి:**

హేరంబతే రత్నసువర్ణయుక్తే సునూపుర మంజీరకే
తథైవ ।
సు కింకిణీ నాద యుతే సుబుద్ధ్యా సుపాదయోః
శోభమయే ప్రదత్తే ॥

**55. కుమార గణపతి:**

మాత్రే పిత్రేచ సర్వేషాం హేరంబాయ నమో నమః
అనాదయేచ విఘ్నేశ విఘ్నకర్త్రే నమోనమః

**56. సర్వసిద్ధి గణపతి:**

పరంధామ పరంబ్రహ్మ పరేశం పరమేశ్వరం ।
విఘ్నవిఘ్నకరం శాంతం పుష్టం కాంతమనంతకం ।
సురాసురేంద్రైః సిద్ధేంద్రైః స్తుతం స్తౌమి పరాత్పరం ।
సురపద్మదినేశంచ గణేశం మంగళాయనం ॥

**57. భక్త గణపతి:**

నారికేళామ్ర కదళీ గుడ పాయస ధారిణం శరచ్ఛశాంక
సదృశం భజే భక్తగణాధిపమ్

**58. విఘ్న గణపతి:**
పాశాంకుశం ధరన్నామ ఫలాశీ చాఖువాహన: విఘ్నం నిహస్తు న: సర్వ రక్తవర్ణో వినాయక:

**59. ఊర్ధ్వ గణపతి:**
కల్హారిశాలి కణిశేక్షుక చాపబాణ,
దంత ప్రరోహ కబర: కనకోజ్జ్వలాంగ:,
ఆలింగనోద్యత కర: తటిదాభకట్యా
దేయాత్స శతృభయ మూర్ధ్వ గణేశ్వరస్తే

**60. వర గణపతి:**
నమస్తుభ్యం గణేశాయ నమస్తే విఘ్ననాశన ఈప్సితం మేం వరం దేహి పరత్రా చ పరాంగతిమ్

**61. త్య్రక్షర గణపతి:**
సర్వవిఘ్నహరం దేవం, సర్వవిఘ్నవివర్జితం సర్వసిద్ధి ప్రదాతారం, వందేహం గణనాయకమ్

**62. క్షిప్రప్రసాద గణపతి:**
యక్షకిన్నర గంధర్వ సిద్ధవిద్యా ధరైస్సదా స్తూయమానం మహాబాహుం వందే హం గణనాయకమ్

**63. సృష్టి గణపతి:**
ప్రాతర్నమామి చతురానన వన్ద్యమానం
ఇచ్ఛానుకూలమఖిలం చ వరం దదానమ్ తం తుందిలం ద్విరసనాధిప యజ్ఞసూత్రం పుత్రం విలాస చతురం శివయో: శివాయ

**64. ఉద్దండ గణపతి:**
ప్రాత:స్మరామి గణనాథమనాథ బంధుం
సిందూరపూర పరిశోభితగండయుగ్మం
ఉద్దండవిఘ్న పరిఖండన చండదండం
అఖండలాది సురనాయక బృందవంద్యమ్

**65. డుండి గణపతి:**
అక్షమాలాం కుఠారంచ రత్నపాత్ర స్వదంతకమ్ ధతైకరైర్విఘ్నరాజో దుంధినామా మదేస్తున:

**66.ద్విముఖ గణపతి:**
స్వదంత పాశాంకుశ రత్నపాత్రం కరైర్దదానో హరినీలగాత్ర:
రత్నాంశుకో రత్న కిరీటమాలీ భూత్యై సదామే ద్విముఖో గణేశ:

**67. త్రిముఖ గణపతి:**
శ్రీమత్తీక్షణ శిఖాం కుశాక్ష వరదాన్ దక్షే దదానం కరై: పాశాంచామృత పూర్ణకుంభమయం వామే దదానో ముదా పీఠే స్వర్ణమయారవింద విలసత్సత్కర్ణికాభాసురే స్వాసీనస్త్రిముఖ: పరశురుచిరో నాగనన: పాతున:

**68. సింహ గణపతి:**
వీణాం కల్పలతా మరించ వరదం దక్షేవిధత్తేకరై: వేణే తామరసం చ రత్న కలశం సన్మంజరీం చా భయం శుండాదండలసన్ మృగేంద్ర వందన: శంఖేందు గౌర: శుభో దీవ్యద్రత్న నిభాంకుశో గణపతి: పాయా దపాయాత్సన:

**69. గజానన గణపతి:**
సదా సుఖానందమయం జలేచ సముద్రేన ఇక్షురసే నివాసం ।
ద్వంద్వ స్థయానేనచ నాళరూపం గజాన నం భక్తియుతం భజామ ॥

**70. మహోదర గణపతి:**
మహోదర ఇతిఖ్యాతో జ్ఞానబ్రహ్మ ప్రకాశక:
మోహాసుర నిహంతావై ఆఖువాహన ఏవచ ॥

**71. భువన గణపతి:**
విశ్వమూలాయ భవ్యాయ విశ్వసృష్టికరాయతే ।
నమో నమస్తే సత్యాయ సత్య పూర్ణాయ శుండినే ॥

**72. ధూమ్రవర్ణ గణపతి:**
ధూమ్రవర్ణావతారశ్చాభి మానాసుర నాశక:
ఆఖువాహన ఏవాసౌ శివాత్మేతి స ఉచ్యతౌ

**73. శ్వేతార్క గణపతి:**
ఓం నమో గణపతయే శ్వేతార్క గణపతయే శ్వేతార్కమూలనివాసాయ
వాసుదేవ ప్రియాయ, దక్ష ప్రజాపతి రక్షకాయ సూర్యవరదాయ కుమారగురవే

**74. ఆధార గణపతి:**
నాదం బాలసహస్ర భాను సదృశం నాగేంద్ర వక్త్రాన్వితం బ హస్తాభ్యాం చషకం పవిత్ర కలశం హస్యంచ వృత్తాండవం బ నానా చిత్రవిచిత్రయన్ పరగురుం ఆధార విద్యా స్థితిం । ఓంకార ప్రణవాకృతిం గణపతిం నిత్యం భజేహం ప్రభో ॥

**75. భూతరోగ నివారణ గణపతి:**
ఏకదంతం చతురస్తం బిభ్రాణ పాశమంకుశం ।
అభయం వరదం సాస్పూర్థధానం మూషిక ధ్వజం ॥

**76. ప్రసన్న విఘ్నహర గణపతి:**
ఏకదంతం శూర్పకర్ణం గజవక్త్రం చతుర్భుజం ।
పాశాంకుశధరం దేవం ధ్యాయేత్ సిద్ధి వినాయకం ॥

**77. ద్వాదశభుజవీర గణపతి'**
సురేంద్రనేవ్యం హ్యసురై: సుసేవ్యం సమానభావన విరాజయంతం ।
అనంతబాహుం మూషక ధ్వజం తం గజాననం భక్తియుతం భజామ: ॥

**78. వశీకర గణపతి:**
బీజాపూరగదేక్షుకార్ములసచ్చక్రోబ్జ పాశోత్పల ।
వ్రీహ్యగ్రస్వ విషాణ రత్న కలశప్రోద్యత్కరాంభోరుహ: ॥
ధ్యేయోవల్లభయా సపద్మకరయాశ్లిష్టోజ్వల– ద్భూషయ విశ్వోత్పత్తి విపత్తి సంస్తుతికరో విఘ్నో విశిష్టార్ధద: ॥

**79. అఘోర గణపతి:**
గజవదనమంచింత్యం తీక్ష్ణదంష్ట్రం త్రినేత్రం
బృహదుదరమశేషం భూతరాజం పురాణం
అమరవరసుపూజ్యం రక్తవర్ణం సురేశం ।
పశుపతి సుతమీశం విఘ్నరాజం నమామి ॥

**80. విషహర గణపతి:**
నాగాననే నాగకృతోత్తరీయే క్రీడారతే, దేవకుమార సంఘై: ।
త్వయిక్షణం కాలగతిం విహాయతౌ ప్రాపతు కన్దుకతామినేన్దూ ॥

**81. భర్గ గణపతి:**
బాలార్కకోటి ద్యుతి మప్రమేయం
బాలేందు రేఖా కలితోత్తమాఙ్గమ్ ।
భ్రమద్ద్విరేపావృత గణ్డభాగం భజే భవానీతనయం గణేశమ్ ॥

**82. సర్వ సమ్మోహన గణపతి:**
స్వాంకస్థితాయానిజవల్లభయాముఖామ్బుజాలోకేన లోలనేత్రం ।
స్మేరాననాస్యం మదవైభవేన రుద్ధం భజే విశ్వవిమోహనంతం ॥

**83. ఐశ్వర్య గణపతి:**
సహస్ర శీర్షం మనసా మయా త్వం దత్తం కిరీటంతు సువర్ణజంవై ।
అనేకరత్నై: ఖచితం గృహాణ బ్రహ్మేశతే మస్తక శోభనాయ ॥

**84. మాయావల్లభ గణపతి:**
సంసారార్ణవ పారేచ మాయాపోతే సుదుర్లభే ।
కర్ణధార స్వరూపంచ భక్తానుగ్రహకారకం ।
వరం వరేణ్యం వరదం వరదానామపి ఈశ్వరం ।
సిద్ధం సిద్ధి స్వరూపంచ సిద్ధిదం సిద్ధి సాధనమ్ ॥

**85. సౌభాగ్య గణపతి:**
తతో హరిద్రామచిరంగులాలం సిన్దూరకం తేపరికల్పయామి ।
సువాసితం వస్తు సువాస భూతై: గృహాణ బ్రహ్మేశ్వర శోభనార్థమ్ ॥

**86. గౌరి గణపతి:**
విఘ్నేశ్వరాయ వరదాయ సురప్రియాయ ।
లంబోదరాయ సకలాయ జగద్ధితాయ ।
నాగాననాయ కృతియజ్ఞ విభూషితాయ ।
గౌరీసుతాయ గణనాథ నమో నమస్తే ॥

**87. ప్రళయంకర్త గణపతి:**
అకాలమేవ ప్రళయ: కథం లబ్ధో జనైరయం ।
హా ! గజానన దేవేశ: హాహా విఘ్న హరావ్యయ ॥

**88. స్కంద గణపతి:**
కుమార భుక్తౌ పునరాత్మహేతో: పయోధరే పర్వతరాజ పుత్ర్యా ।
ప్రక్షాళయంతం కరశీ కరేణ మౌగ్ధ్యేనతం నాగముఖం భజామి బబ

**89. మృత్యుంజయ గణపతి:**
సరాగలోకదుర్లభం విరాగిలోక పూజితం
సురాసురైర్నమస్కృతం జరాప మృత్యునాశకం బబ

**90. అశ్వ గణపతి:**
రాజోపచారాన్వి విధాన్గృహాణ హస్త్యశ్వఛత్రాధికమాద రాద్వై ।
చిత్తేన దత్తాన్గణనాథదుణ్డే హ్యపార సంఖ్యాన్ స్థిరజంగమాంస్తే ॥

**91. ఓంకార గణపతి:**
వందే గణేశం భుజగేంద్ర భూషణం సమస్త భక్తాళికృతాతితోషణం ।
విశ్వం భరా సంస్థితలోక రక్షణం మదీయ పాపౌఘతమస్సు పూషణమ్ ॥

**92. బ్రహ్మవిద్యా గణపతి:**
బ్రహ్మేభ్యో బ్రహ్మదాత్రేచ గజానన నమోస్తుతే ।
ఆదిపూజ్యాయ జ్యేష్ఠాయ జ్యేష్ఠరాజాయతే నమ: ॥
**93. శివ అవతార గణపతి:**
విఘ్నానాం పతయే తుభ్యం నమో విఘ్న నివారణ ।
సర్వాంతర్యామిణే తుభ్యాం నమస్సర్వప్రియంకర ॥
**94. ఆపద గణపతి:**
ఓమ్ నమో విఘ్నరాజాయ సర్వసౌఖ్య ప్రదాయినే ।
దుష్టారిష్ట వినాశాయ పరాయ పరమాత్మనే ॥
**95. జ్ఞాన గణపతి:**
గుణాతీతమౌనం చిదానంద రూపం
చిదాభాసకం సర్వగం జ్ఞాన గమ్యం ।
ముని శ్రేష్ఠమాకాశ రూపం పరేశం
పరబ్రహ్మ రూపం గణేశం భజేమ ॥
**96. సౌమ్య గణపతి:**
నమస్తే గణనాథాయ గణానాం పతయే నమ: ।
భక్తి ప్రియాయ దేవేశ భక్తేభ్యో సుఖదాయక ॥
**97. మహాసిద్ధి గణపతి:**
గజవక్త్రం సురశ్రేష్ఠ కర్ణచామర భూషితం ।
పాశాంకుశ ధరం దేవం వందే హం గణనాయకం ॥
**98. గణపతి:**
సిందూరాభ్రస్త్రినేత్ర: పృథుతర జఠరో హస్త పద్మం దదానం । దంతం పాశాంకుశేష్టోనురుతర విలసద్విజ పూరాభిరామం । బాలేందు ఖ్యాతిమౌళి కరిపతి వదాన దాన పూర్ణార్థ గంధో । భోగేంద్రై భూషితాంగోర్జేత్ గణపతిం రక్తస్త్రాంగరాగ: ॥
**99. కార్యసిద్ధి గణపతి:**
యతోబుద్ధి రజ్ఞాననాశో ముముక్షో: ।
యత స్సంపదోభక్త సంతోషదాస్సు: ।
యతో విఘ్ననాశయత: కార్యసిద్ధి: ।
సదాతం గణేశం నమామో భజామ: ॥
**100. భద్ర గణపతి:**
అనామయాయ సర్వాయ సర్వపూజ్యాయతే నమ:
సుగుణాయ నమస్తుభ్యం బ్రహ్మణే నిర్గుణాయచ బబ
**101. సులభ గణపతి:**
వందే గజేంద్రవదనం – వామాంకారూఢ వల్లభాశ్లిష్టం కుంకుమపరాగశోణం – క్వులయినీ జారకోరకా పీడమ్ ॥
**102. నింబ గణపతి:**
విఘ్నహర్తే స్వభక్తానాం లంబోదర నమోస్తుతే ।
త్వాదేయ భక్తియోగేన యోగీశాం శాంతిమాగతా: ॥
**103. శుక్ల గణపతి:**
అంతరాయ తిమిరోపశాంతయే
శాంతపావనమచింత్య వైభవం ।
తంనరం వపుషికుంజరం ముఖే
మన్మహే కిమపి తుందిలంమహ: ॥
**104. విష్ణు గణపతి:**
శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం ప్రసన్న వదనం ధ్యాయేత్ సర్వవిఘ్నోపశాంతయే



**105. ముక్తి గణపతి:**
పాశాంకుశౌ భగ్నరథం త్వభీష్టం కరైర్దధానం కరరన్ద్రముక్తై: ।
ముక్తాఫలాభై: పృథుశీకరౌఘై: స్సిన్తమ్గం శివయోర్భజామి ॥
**106. సుముఖ గణపతి:**
ఏకదంతాయ శుద్ధాయ సుముఖాయ నమోనమ: ।
ప్రసన్న జనపాలాయ ప్రణతార్తివినాశినే ॥
**107. సర్వ గణపతి:**
చతు: పదార్థా వివిధ ప్రకాశాస్త వివ హస్తా: సచతుర్భుజం ।
అనాథనాథాంచ మహోదరంచ గజాననం భక్తియుతం భజామ:
**108. సిద్ధిబుద్ధి గణపతి:**
సత్పద్మరాగ మణివర్ణ శరీరకాంతి:
శ్రీ సిద్ధిబుద్ధి పరిచర్చిత కుంకుమశ్రీ:
వక్షస్థలే వలయితాతి మనోజ్ఞ శుణ్డో
విఘ్నం మామపహర సిద్ధి వినాయకత్వమ్ ॥

మనం ఏ కార్యం తలపెట్టినా, అది ఎటువంటి అవరోధాలు కలుగకుండా, విజయవంతంగా కొనసాగాలని ప్రప్రథమంగా శ్రీ విఘ్నేశ్వరుని ప్రార్థిస్తాము. సకల సంకటాలనూ తొలగించే గణపతి అనుగ్రహం కోసం సంకట నాశన గణేశ స్తోత్రం భక్తి శ్రద్ధ విశ్వాసాలతో పఠిస్తే, శ్రీ గణేశ అనుగ్రహం తప్పకుండా కలుగుతుంది. ఎవరికి వారు స్వయంగా, అనుభవపూర్వకంగా తెలుసుకోవచ్చు. ప్రతీరోజూ ఈ మహామహిమాన్విత మైన స్తోత్రాన్ని పఠించి, గణేశ అనుగ్రహం పొందుదాం. ఈ సంకట నాశన గణేశ స్తోత్రం ప్రతీరోజూ పఠిస్తే శ్రీ గణేశుని అనుగ్రహం వలన అన్ని సంకటాలు తొలగిపోతాయి.

సంకట నాశక గణేశ స్తోత్రము – సంపూర్ణ అర్థము.

**నారద ఉవాచ**
ప్రణమ్య శిరసా దేవం గౌరీపుత్రం వినాయకమ్ ।
భక్తావాసం స్మరేనిత్యం ఆయుష్కామార్థసిద్ధయే 1
దేవతలందరికంటే ముందుగా పూజిపబడే వాడు, గౌరీ తనయుడు, విఘ్నాధిపతీ ఐన గణపతిని సకల సుఖ సౌభాగ్య ధన ధాన్య ఐశ్వర్య ఆరోగ్య వృద్ధి కొరకు సదా నమస్కరిస్తూ భక్తి శ్రద్ధలతో ఆరాధించెదను.
ప్రథమం వక్రతుండం చ ఏకదంతం ద్వితీయకమ్ ।
తృతీయం కృష్ణపింగాక్షం గజవక్త్రం చతుర్థకమ్ 2
ప్రథమ నామం : వక్రతుండ (ఒంపు తిరిగిన తొండము కలవాడు),
ద్వితీయ నామం: ఏకదంత (ఒకే దంతము కలవాడు),
తృతీయ నామం: కృష్ణపింగాక్ష (ముదురు గోధుమ రంగు కన్నులవాడు),
చతుర్థ నామం: గజవక్త్ర (ఏనుగు ముఖము వంటి ముఖము కలవాడు).
లంబోదరం పంచమం చ షష్ఠం వికటమేవ చ ।
సప్తమం విఘ్నరాజేంద్రం ధూమ్రవర్ణం తథాష్టమమ్3
పంచమ నామం:
లంబోదరం (పెద్ద పొట్ట కలవాడు),
షష్టమ నామం: వికట (భారీ కాయము కలవాడు),
సప్తమ నామం: విఘ్నరాజా (విఘ్నాలను తొలగించే వాడు),
అష్టమ నామం: ధూమ్రవర్ణ (ముదురు గచ్చకాయ రంగు కలవాడు).
నవమం బాలచంద్రం చ దశమంతు వినాయకమ్ ।
ఏకాదశం గణపతిం ద్వాదశం తు గజాననమ్ 4
నవమ నామం: బాలచంద్ర (చంద్రుని శిరస్సుపై ధరించేవాడు),
దశమం: వినాయక (విఘ్నములకు నాయకుడు)
ఏకాదశ నామం: గణపతి (దేవగణములకు అధిపతి)
ద్వాదశ నామం: గజానన (ఏనుగు ముఖము కల వాడు).
ద్వాదశైతాని నామాని త్రిసంధ్యం యః పఠేన్నరః ।
న చ విఘ్నభయం తస్య సర్వసిద్ధికరః ప్రభుః 5
విద్యార్థీ లభతే విద్యాం ధనార్థీ లభతే ధనమ్ ।
పుత్రార్థీ లభతే పుత్రాన్మోక్షార్థీ లభతే గతిమ్ 6
ఈ ద్వాదశ (పన్నెండు) నామముల శ్లోకం భక్తి శ్రద్ధలతో ధ్యానించడం వలన జ్ఞానము కోరుకున్నవారికి జ్ఞానము, ధనధాన్యములు కోరుకున్నవారికి ధనధాన్య వృద్ధి, పుత్ర సంతాన ప్రాప్తి కోరుకునేవారికి పుత్ర సంతానము మరియు మోక్ష సిద్ధి కోరుకునేవారికి మోక్షము సిద్ధించును
జపేద్గణపతిస్తోత్రం షడ్భిర్మాసైః ఫలం లభేత్ ।
సంవత్సరేణ సిద్ధిం చ లభతే నాత్ర సంశయః 7
ఈ సంకట నాశన గణపతి స్తోత్రం ఆరు మాసాల పాటు జపించినవారికి కోరిన ఫలములు లభించును. ఒక సంవత్సరం పాటు జపించిన వారికి అనుకున్న పనులలో తప్పక విజయం సాధించగలరు అనే విషయంలో ఏమాత్రం సందేహం లేదు.
అష్టభ్యో బ్రాహ్మణేభ్యశ్చ లిఖిత్వా యః సమర్పయేత్ ।
తస్య విద్యా భవేత్సర్వా గణేశస్య ప్రసాదతః 8
సంకట నాశన గణేశ స్తోత్రం భక్తి శ్రద్ధలతో రాసి ఎనమందుగురు బ్రాహ్మలకు దానం చేసినయెడల ఆ వినాయకుని కృపకు పాత్రులై సకల జ్ఞానములు సిద్ధించును. ●

అతులిత పుష్ప పల్లవ ఫలాన్విత
భూరుహ భూరివల్లరీ
- మన మాతృభాష ఔన్నత్యం అభివ్యక్తీకరించడం,
ప్రతి ఉషస్సున లేవగానే
పాఠకులపై భారం వేయరాదని,
ఆరాధించడమనే తపనం, తపస్సు!
అర్థ, వృద్ధ భారాన్ని మోస్తూనే

అఆ



339 నెలలుగా
339 సంచికలను

శ్రీ వేంకటేశ చరణౌ శరణం ప్రపద్యే।

# ప్రముఖాంధ్ర

- వెలువరించ కలిగిదందంటే ఏడుకొండల టేడు కృప! వాగ్దేవి యిచ్చిన శక్తి!

'ప్రముఖాంధ్ర' వెబ్ ఎడిషన్ చూచినవారు
పాత పత్రికలను చూచినవారూ 'ప్రముఖాంధ్ర' కోరుతున్నారు.
కోరినవారందరికీ పంపాలనే ఉన్నది.
ధనసంపత్తి కలవారూ, మన సంపత్తి కలవారూ
ప్రముఖాంధ్ర నిధికి యధోచితంగా సహకరించండి.
రు.25000లు మించి పంపించిన ప్రదాతల పేర్లను
వారి ఫోటోలతో ప్రచురిస్తాం.
(ఉడతా భక్తిగా చిన్న విరాళములనూ పంపవచ్చు)



గోటేటి శ్రీరామారావు
స్థాపక సంపాదకుడు

చిరునామా:
16 (64), Thambiah Reddy Road, West Mambalam, Chennai - 600 033.
Phone : 91-44-24742091, 91-44-23716322, 91-44-24894145 - Tele Fax : 91-44-23716322
**www.pramukhandhra.org/E.mail : pramukhandhra95@gmail.com**


Ajantha Dr. K. Sankar Rao
IVF-TN STATE
VIBHAG PRESIDENT
Srimathi. Vijayalakshmi Sankar Rao
Ex-State President
Tamilnadu Arya Vysya Mahila Vibhag
"సర్వేజనా సుఖినో భవంతుః"
AJANTHA
SUGANDHI SUPARI
TRADITIONAL THAMBULA BETEL NUT PIECES
అజంతా
సుగంద వక్క పలుకులు
సంప్రదాయ తాంబూల వక్కపలుకులు